విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

శనివారం 25 జనవరి 2025 8 పేజీలు

సీపీఐ పోరాట ఫలితం..

- రూ.50 కోట్లతో కృష్ణా జలాల ప్రాజెక్టు పనులు
- మార్చి నాటికి కృష్ణా జలాలను సరఫరా చేయాలి
- కుదప సంపు పరిశీలించిన దోనేపూడి శంకర్

విశాలాంధ్ర-ఎ కొండూరు: ప్రజారోగ్య పరిరక్షణ లక్ష్యంగా కిడ్నీ సమస్యపై సీపీఐ అలుపెరగని పోరాటం చేసింది. ఎ కొండూరు మండలం మరో ఉద్దానం కాకూడదని ప్రజా పక్షాన పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు, పాదయాత్రలు చేపట్టి సమస్య పరిష్కారానికి ముగింపు పలికింది. ఇందులో భాగంగా గత సంవత్సరం సీపీఐ ఆధ్వర్యంలో ఎ కొండూరు నుంచి విజయవాడ కలెక్టరేట్ కార్యాలయం వరకు ఆగస్టులో తలపెట్టిన కిడ్నీ సమస్యపై ప్రజా ఆరోగ్య పరిరక్షణ మహాపాద యాత్ర ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చింది. ఎ కొండూరు మండలం ప్రాంత ప్రజలకు చిరకాల స్వప్నం కృష్ణా శుద్ధ జలాల ప్రాజెక్టు నిర్మాణం పనులు ఎట్టకేలకు తలపెట్టింది. అప్పటి కృష్ణా జిల్లా కలెక్టర్ సృజన కృష్ణా జలాల ప్రాజెక్టుని ముఖ్యమంత్రి చంద్ర బాబు ఆమోదం పొంది పనులు ప్రారంభించారు. మండలంలోని 22 గ్రామ పంచాయతీలకు 38 పునరవాస ప్రాంతాలకు జలాలు అందనున్నాయి. ఈ మేరకు శుక్రవారం ఎన్టీఆర్ జిల్లా సీపీఐ కార్యదర్శి దోనేపూడి శంకర్ తిరువూరు, ఏ కొండూరు మండలాల సీపీఐ నాయకులతో కలిసి కుదప కృష్ణా జలాల సంపును పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన మిగతా 2 లో

ఆటో రంగానికి

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

యూనియన్ జిల్లా మహాసభలో జంగాల

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ఆటో రంగాన్ని పరిశ్రమగా గుర్తించి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. గుంటూరు జిల్లా ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) 8వ జిల్లా మహాసభ యూనియన్ జిల్లా అధ్యక్షులు పుప్పాల సత్యనారాయణ(బుజ్జి) అధ్యక్షతన గుంటూరు మల్లయ్య లింగంభవన్‌లోని వీఎస్‌కే హాలులో శుక్రవారం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన జంగాల అజయ్ కుమార్ మాట్లాడుతూ 50 సంవత్సరాలు నిండిన ప్రతి ఆటో కార్మికుడికి రూ.10 వేలు పెన్షన్ ఇవ్వాలని అన్నారు. సొంత ఆటో కొనుగోలు చేయడానికి ప్రతి కార్మికునికి పావలా వడ్డీకే రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జీఓ 21, 31లను వెంటనే రద్దు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీ ప్రకారం బ్యాడ్జితో సంబంధం లేకుండా ప్రతి ఆటో కార్మికునికి సంవత్సరానికి రూ.15 వేలు చొప్పున ఆర్థిక సహాయం ఇవ్వాలన్నారు. ఆటోలకు పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలని, ఇళ్లు లేని ఆటో కార్మికులకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు కేటాయించి, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆటో కార్మిక కుటుంబాలకు హెల్త్ కార్డులు ఇచ్చి ఉచిత వైద్య సౌకర్యం, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. ఆటో కార్మికుల పిల్లలకు ఎల్‌కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందించాలని అన్నారు. ఈ-చలానాలను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తొలుత యూనియన్ జిల్లా అధ్యక్షులు పుప్పాల సత్యనారాయణ ఏఐటీయూసీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ మహాసభలో వేదికపై ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆకిటి అరుణ్‌కుమార్, మేడా హనుమంతరావు, యూనియన్ నగర గౌరవ అధ్యక్షులు కోట మాల్యాద్రి, ప్రధాన కార్యదర్శి మంగా శ్రీనివాసరావు, అధ్యక్షులు కూరాకుల రాంప్రసాద్, యూనియన్ నాయకులు చిన్ని సత్యనారాయణ, అన్నవరపు ప్రభాకర్, మహమ్మద్ బాబర్ పాల్గొన్నారు.

కూలీరేట్ల జీఓ

ఎప్పుడిస్తారూ..?

మెరుపు సమ్మెకు దిగిన సివిల్ సప్లయీస్ ముఠా కార్మికులు

మీనమేషాలు లెక్కించడం సరికాదు: వెలుగూరి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : సివిల్ సప్లయీస్ ముఠా కార్మికులకు కూలీరేట్ల జీఓను వెంటనే విడుదల చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా గుంటూరు ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని సివిల్ సప్లయీస్ గౌడౌన్ వద్ద శుక్రవారం ముఠా కార్మికులు మెరుపు సమ్మె నిర్వహించారు. సమ్మెలో భాగంగా ఉమ్మడి గుంటూరు జిల్లాలోని అన్ని ఎంఎల్ఎస్ పాయింట్లలో లారీ ఎగుమతి దిగుమతి పనులు నిలిపివేయబడ్డాయి. సమ్మెకు మద్దతు తెలియజేసిన వెలుగూరి రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ముఠా కార్మికులకు కూలీ రేట్ల పెంపుదల అగ్రిమెంటు జరుగుతున్న నేపథ్యంలో గత ప్రభుత్వ హయాంలో అధికారులతో చర్చలు నిర్వహించడం జరిగిందని గుర్తుచేశారు. యూనియన్ ఆధ్వర్యంలో సివిల్ సప్లయీస్ కార్మికులు దశల వారి పోరాటాల నిర్వహించిన నేపథ్యంలో ప్రస్తుత కూటమి ప్రభుత్వం మంత్రి నాదెండ్ల మనోహర్ సారథ్యంలో కూలీ రేట్ల పెంపుదల చర్చలు నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి రావుల అంజిబాబు, జిల్లా అధ్యక్షులు కోట్ల మరియదాసు, ముఠా కార్మికులు దానం, డేవిడ్, కాంతారావు, సురేష్, బుజ్జి, జాన్ బాబు, మరియబాబు, కిరణ్, నాగరాజు పాల్గొన్నారు.

కోడూరు మండలంలో కలెక్టర్ పర్యటన

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం : కోడూరు మండలంలోని ఉల్లిపాలెంలో అంగన్‌వాడీ కేంద్రం, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, కోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను శుక్రవారం జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదట ఉల్లిపాలెంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లల హాజరు, బరువును నమోదు చేసే రిజిస్టర్లు, పిల్లలకు పెడుతున్న మెనూపై ఆరా తీసి నాణ్యతను పరిశీలించారు. స్వయంగా పిల్లలను బరువును రిజిస్టరులో నమోదు చేసిన సంఖ్యలను పరిశీలించారు. రెండింటికి వ్యత్యాసం ఉండటంతో కలెక్టర్ అంగన్వాడి కార్యకర్త సిడిపిఓ, అంగన్వాడి సూపర్వైజర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పిల్లలకు ప్రాథమిక అంశాలు సరిగా నేర్పించక పోవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. పిల్లలు పోషకాహార లోపం బారిన పడకుండా ఆటపాటలు నేర్పించి వారి ఎదుగుదలకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని, మీరు పిల్లల పట్ల బాధ్యతగా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. అనంతరం ఉల్లిపాలెం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీ లించారు. ప్రభుత్వం నిర్ధేశించన మెనూ ప్రకారం ప్రతిరోజు భోజనం సిద్ధం చేస్తున్నదీ లేనిదీ విద్యా ర్థులను అడిగ తెలుసుకున్నారు. ఈ క్రమంలో విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. భోజనం చాలా రుచిగా ఉందని, నాణ్యత సైతం బాగుందని, ఇలాగే కొనసాగించాలని నిర్వాహకులకు తెలిపి వారిని అభినందించారు. అనంతరం కోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ కార్డుల పంపిణీ, పీహెచ్సిలో డెలివరీలు, ల్యాబ్‌లో వైద్య పరీక్షల వివరాలపై ఆరా తీశారు. రక్త హీనత బాధితులకు ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రలు తప్పనిసరిగా అందజేయాలని సూచించారు. కోడూరు గ్రామంలో టీబీ బాధితుని పరామర్శించి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ మండలంలో పర్యటించే క్రమంలో పలువురు ఆయనకు సమస్యలను విన్నవించగా వారి ఆలకించి వారికి భరోసా కల్పించారు.

వంద శాతం జనన, మరణాల నమోదు జరగాల్సిందే..

విశాలాంధ్ర-విజయవాడ: జిల్లాలో వంద శాతం జనన, మరణాల నమోదుకు అధికారులు, సిబ్బంది కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. జిల్లా విభజన అనంతరం మొదటిసారిగా జనన మరణ సంఘటనల రిజిస్ట్రీకరణపై అంతర శాఖల సమన్వయ సమావేశాన్ని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ శుక్రవారం క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్‌గా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనన, మరణ ధ్రువీకరణ పత్రాల కోసం ఏ ఒక్కరూ ఇబ్బంది పడకూడదని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులకు సంబంధించి తల్లీబిడ్డ డిశ్చార్జ్ అయ్యే సమయంలో జనన ధ్రువీకరణ పత్రాన్ని అందజేయాలన్నారు. మరణం సంఘటనల విషయంలో మృతుని పార్థివ దేహాన్ని బంధువులకు అప్పగించే సమయంలో మరణ ధ్రువీకరణ పత్రాన్ని అందజేయాలని ఆదేశించారు. ప్రైవేటు ఆసుపత్రిలో జరిగిన జనన,మరణ సంఘటన జరిగిన మూడు రోజుల్లో సంబంధిత ధ్రువీకరణపత్రం అందజేసేందుకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇళ్లలో జరిగిన జనన సంఘటనల విషయంలో ఆ ప్రాంత పంచాయితీ సెక్రటరీ సమగ్ర విచారణ జరిపి నమోదు చేయాలని, మరణ సంఘటనకు సంబంధించి కర్మకాండలు ముగిసేలోపు సంబంధీకులకు ధ్రువీకరణ పత్రం అందజేయాలన్నారు. డీపీవో పి.లావణ్య కుమారి, గ్రామ వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి పి.జ్యోతి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ ఎం.సుహాసిని పాల్గొన్నారు.

గణతంత్ర వేడుకలకు సర్వం సిద్ధం

విశాలాంధ్ర-విజయవాడ: ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో 76వ గణ తంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ప్రాంగణంలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి సర్వం సిద్ధం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. శుక్రవారం స్టేడియంలో నిర్వహించిన ఫుల్ డ్రెస్ రిహార్సల్సను ప్రభుత్వ కార్యదర్శి ముఖేశ్ కుమార్ మీనా, డిజిపి ద్వారకా తిరుమలరావు, డిఐజి బి. రాజకుమారి, ప్రోటోకాల్ డైరెక్టర్ మోహన్, వివిధ శాఖలకు చెందిన రాష్ట్ర స్థాయి అధికారులు పోలీస్ ఉన్నతాధికారులు, నగర పోలీస్ కమీషనర్ బి. రాజశేఖర్ బాబు, జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఉదయం 8.51 నిమిషాలకు రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావు, చేరుకుంటారని, ఉ. 8.55 నిమిషాలకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. విజయానంథ్ ఉ. 8.56 నిమిషాలకు రాష్ట్ర హైకోర్టు ప్రధాన నాయమూర్తి గౌరవ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాగూర్, ఉ.8.57 నిమిషాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు నారా చంద్రబాబు నాయుడు, ఉ. 8.58 నిమిషాలకు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రాంగణానికి చేరుకుంటారని తెలిపారు. ఉదయం 9 గంటలకు గౌరవనీయ రాష్ట్ర గవర్నర్ జాతీయ జెండాను ఆవిష్కరింస్తారని తెలిపారు. అనంతరం పోలీస్ పెరేడ్‌ను పరిశీలించి తిరిగి వేదిక చేరుకుని పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించి గణతంత్ర దినోత్సవ సందేశం ఇస్తారన్నారు. గణతంత్ర వేడుకలలో రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన వివిధ శాఖలు అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలపై రూపొందించిన అలంకృత శకటాలను పరిశీలించి ఉత్తమంగా ఎన్నికైన శకటాలకు, మార్చ్ పాస్ట్‌లో ఉత్తమ ప్రదర్శన కనపరిచిన కవాతు బృందాలకు జ్ఞాపికలను అందజేయనున్నారని తెలిపారు. వేడుకలలో ఇండియన్ ఆర్మీ కంటింజెంటు, కాకినాడ ఏపిఎస్‌పి 3వ బెటాలియన్, సెంట్రల్ రిజర్వు పోలీస్, తమిళనాడు రాష్ట్ర పోలీస్ దళం, విశాఖపట్నం ఏపిఎస్‌పి 16వ బెటాలియన్, ఏపి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ స్కూల్ బాలురు బాలికలు, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ బాలురు బాలికలు, యూత్ రెడ్‌క్రాస్ బాలికలు బాలుర బృందాలు కవాతులో పాల్గొని కనువిందు చేయనున్నారన్నారు.

సీపీఐ పోరాట ఫలితం..

(మొదటిపేజీ తరువాయి) విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడుతూ సుమారు రూ.50 కోట్లతో నిర్మాణం జరుగుతున్న జల జీవన్ మిషన్ ప్రాజెక్ట్ క్రింద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం 60,40భాగస్వామ్యంతో కృష్ణా జలాల పైప్ లైన్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వచ్చే మార్చినాటికి కృష్ణా జలాలను ప్రతి ఇంటికి కుళాయి ద్వారా అదే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. 200 కిలోమీటర్ల మేర కృష్ణా జలాల పైపులైన్ నిర్మాణ పనులు వేగవంతం చేయడం కోసం సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి పరిస్థితి వివరించడంతో పనులు వేగవంతం అయ్యేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశారని అన్నారు. ఇప్పటివరకు 150 కిలోమీటర్ల మేర పూర్తి కాగా ఇంకొక 50 కిలోమీటర్ల పనులు జరగాల్సిన అవసరం ఉందని అన్నారు. కృష్ణా జలాల తిరువూరు నియోజకవర్గానికి తీసుకువచ్చే విధంగా అనేక ఉద్యమాలు చేసిన ఫలితంగా ఈ రోజున పైపులైన్ల పనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. కుడప సంపు పరిశీలన, కృష్ణా జలాల, జల జీవన్ పైపులైన్ పనులను పరిశీలన బృందంలో సీపీఐ పార్టీ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తూము కృష్ణయ్య, తిరువూరు నియోజకవర్గ కార్యదర్శి ఎస్ కె నాగుల్ మీరా, ఏఐవైఎఫ్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు లంక గోవిందరాజులు, సీపీఐ జిల్లా సమితి సభ్యులు మేకల డేవిడ్, విస్సన్నపేట మండల కార్యదర్శి ఎం త్యాగరాజు, ఏ కొండూరు మండల కార్యదర్శి ఎం వెంకటేశ్వరరావు, సిపిఐ సీనియర్ నాయకులు దాడి ఆదినారాయణ, కొప్పుల తిరుపతయ్య, పి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

-ఏ కొండూరులో డయాలసిస్ సెంటర్ పరిశీలన..

ఏ కొండూరు ప్రాథమిక వైద్యశాలలో డయాలసిస్ కేంద్రాన్ని దోనేపూడి శంకర్ పరిశీలించి కిడ్నీ బాధితులకు ఏ విధంగా డయాలసిస్ చేస్తున్నారని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ కేంద్రాన్ని మరింత మెరుగుపరచాలని ప్రాథమిక వైద్యశాలలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ గా మార్చాలని నిరంతరం కిడ్నీ డాక్టర్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డయాలసిస్ పేషంట్లకి అంబులెన్స్ సదుపాయం కల్పించాలని తిరువూరు, ఏ కొండూరు డయాలసిస్ కేంద్రాల్లో ఎటువంటి అంబులెన్స్ సదుపాయం కూడా అందుబాటులో లేకపోవడం దురదృష్టకరమన్నారు. లైన్స్ క్లబ్ వారి సహకారంతో ఇచ్చిన డయాలసిస్ మిషనరీ మినహా ప్రభుత్వం ఎటువంటి మిషనరీ ఇప్పటి వరకు అందించలేదన్నారు. డయాలసిస్ పేషెంట్లకు ఏ కొండూరు రావడానికి దూర ప్రాంత ప్రజలకు అంబులెన్స్ సౌకర్యాన్ని ప్రభుత్వమే కల్పించాలని డిమాండ్ చేశారు. కిడ్నీ బాధితులకు పోషకాహారమైన నువ్వులు బెల్లంతో కూడిన లడ్డులు ఇవ్వాల్సి ఉన్న పోషక పదార్థాలను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

-ఇళ్ల స్థలాల అర్జీల కార్యక్రమంలో...

నిరుపేదలకు అందించే ఇళ్ల స్థలాల అర్జీలు స్వీకరణ కార్యక్రమంలో దోనేపూడి శంకర్ పాల్గొన్నారు. ఈనెల 28 తిరువూరు ఆర్డీవో కార్యాలయంలో జరగబోయే ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలు 2 నుంచి 3 సెంట్లు అందజేయాలని అర్జీల స్వీకరణకు సీపీఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి ఎస్ కె నాగుల్ మీరా ఆధ్వర్యంలో ఏకలవ్య కాలనీలో నిరుపేదల నుంచి అర్జీదారులను స్వీకరించి సంబంధిత ఆధార్, రేషన్ కార్డులు కుటుంబ పరిస్థితులు అడిగి తెలుసుకుని అర్జీలను పూర్తిచేశారు. ఇళ్ల స్థలాలు ఇప్పించే బాధ్యత నాది అని నిరుపేదలకు భరోసా ఇచ్చారు. ఈనెల 28వ తారీఖున జరగబోయే మహా ధర్నాకు రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయంలో అందజేయనున్న అర్జీల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

జాతీయస్థాయి సెపక్ తక్రా పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా యూ అండర్ - 14 సెపక్ తక్రా బాల,బాలికల జాతీయస్థాయి పోటీలను సమగ్రశిక్ష రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరావు జాతీయ పతాక ఆవిష్కరణ చేసి ఆటలను అట్టహాసంగా ప్రారంభించారు. స్థానిక పటమట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) మైదానమందు నాలుగు రోజులు పాటు జరిగే ఈ టోర్నమెంట్ నందు మొత్తం 12 రాష్ట్రాల జట్లు నుండి 120 కి పైగా ఆటగాళ్ళు పోటీపడే ఈ టోర్నమెంట్ లీగ్ కమ్ నాకౌట్ పద్ధతిలో ఫ్లడ్ లైట్ల వెలుతురులో జరుగుతున్నాయి.రాష్ట్ర సమగ్రశిక్ష ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరావు క్రీడాకారుల మార్చ్ ఫాస్ట్ గౌరవ వందనాన్ని స్వీకరించారు, అనంతరం మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణంలో జరుగుతున్న ఈ పోటీలులో పాల్గొంటున్న ప్రతి జట్టుకు శు భాకాంక్షలు తెలియజేశారు,ప్రతి ఒక్కరూ క్రీడాస్ఫూర్తి పెంపొందేవిధంగా ఆటలను ఆడాలని ఆకాంక్షించారు.క్రీడా కరికులంనీ పాఠ్యాంశాలలో త్వరలో ప్రవేశపెడుతున్నట్లు తెలియపరిచారు.రాష్ట్ర స్కూల్ గేమ్స్ సెక్రటరీ భానుమూర్తిరాజు మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ కోసం విచ్చేసిన వివిధ రాష్ట్రాలు నుండి వచ్చిన 120 మంది ఆటగాళ్లకు,45 మంది శిక్షణా సిబ్బందికి మూడు నక్షత్రాల హోటల్స్ లో వసతి,పోషకాలతో కూడిన ఆహారం అందిస్తున్నాం అని ఎటువంటి అసౌకర్యం లేకుండా వైద్య సదుపాయం అందుబాటులో ఉంచినట్లు తెలియచేశారు, ఈ కార్యక్రమంలో జిల్లాపాఠశాల విద్యాధికారి యు.వి.సుబ్బారావు,పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ యలమంచిలి రవి పాఠశాల క్రీడలు పతాకం ,మరియు పాఠశాల పతాకం ఆవిష్కరణ చేసారు. మ్యాచ్ ప్రారంభానికి ముందు జేడీ దేవానందరెడ్డికి జట్లను పరిచయం చేయబడ్డాయి ఈ కార్యక్రమంలో రాష్ట్ర పాఠశాలల క్రీడాసమైక్య కార్యదర్శి భానుమూర్తిరాజు,సహాయ కార్యదర్శి కేవీ రాధాకృష్ణ,రాజు, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆటపరిశీలకులు గౌతమ్, పోటీల కార్యనిర్వహణ కార్యదర్శి ఎస్.రమేష్, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు జి.ఎస్తేర్ రాణి,జిల్లా కార్యదర్శి డి.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

నా క్లయింటు ICICI Home Finance Company Limited, విజయవాడ వారి సంజాయిషీ పొంది ఇందు మూలంగా యావన్మందికి తెలియచేయునది ఏమనగా.

ఈదిగువ షెడ్యూలు దాఖలాఆస్తిని ది.**16-08-2024**న శ్రీ విజయవాడ సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో దస్తావేజు **నెం.69622/2024**రుగా రిజిష్టరు కాబడిన పార్టీషన్ దస్తావేజు రీత్యా ఎ-షెడ్యూలు ఆస్తి **శ్రీ సైకం వీరబాబుగారికి** సంక్రమించబడి తదాది సదరాస్తిని సర్వ సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములతో నిర్వివాదముగా అనుభవించుచున్నారని తెలుపుచున్నారు.

యిట్టిస్థితిలో ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని **శ్రీ సైకం నిర్మలరావుగారి కుమారుడు సైకం వీరబాబు గారు** హామీగా ఉంచి ఋణసౌకర్యం పొందుట కొరకు ICICI Home Finance Company Limited, విజయవాడ వారికి అభ్యర్థన చేసియున్నారు.

కావున ఎవరికైననూ ఈ దిగువ షెడ్యూలు ఆస్తిపై గాని, ఎవరికైననూ, చట్టరీత్యా చెల్లుదుగు క్లయిములు గాని, మరి ఏవిధమైన అభ్యంతరములు గాని, ఉన్న యెడల, వారు ఈ ప్రకటన తేది నుండి 07 రోజుల లోపుగా లిఖితపూర్వక ఆధారములతో తెలియపరచగలరు. సదరు గడువు తేదీలోగా చట్ట ప్రకారము చెల్లదుగు ఎటువంటి అభ్యంతరములుగాని రానియెడల, షెడ్యూలు ఆస్తిని నిర్వివాద ఆస్తిగా ఎంచి, నా క్లయింటు షెడ్యూలు ఆస్తిని హామీగా స్వీకరించి, ఋణ సదుపాయము కలుగజేయుదురు. ఆ దర్మిలా వచ్చు ఎట్టి అభ్యంతరములు, క్లయిములు గానీ, చట్టపరంగా బైండు చేయజాలవనియు, నా క్లయింటు షెడ్యూలు ఆస్తిపై పొందు హామీ మరియు తనఖా హక్కులను భంగము చేయజాలవ నియూ, ఇందుమూలముగా తెలియచేయటమైనది.

షెడ్యూలు

యన్.టి.ఆర్. జిల్లా, శ్రీ పటమట సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన విజయవాడ, పటమట డి.నెం.70, సబ్ డివిజన్ దాఖలా రీ.సర్వే.నెం.70/1సి, డోర్‌నెం.62-4-22ర్లు దాఖలా చ.గ.148.26లలో అనిర్దిష్టపు జాయింటు హక్కు గల చ.గ.49.42లు స్థిరాస్తి అందలి చ.అ. 1260.0లు ప్లింతేరియాతో గ్రౌండ్ ఫ్లోర్ మొత్తము ప్లాటు, సదరు ప్లాటుకు సంబంధించిన యావత్ హక్కులతో సహా.

1వ అయిటం: స్థలమునకు హద్దులు: తూర్పు:కన్నా వెంకయ్యగారి ఆస్తి, దక్షిణం:పొనమాల ఓంకారంగారిఆస్తి, పడమర:మున్సిపల్‌రోడ్డు ఉత్తరం:నడక దారి

2వ అయిటం: ప్లాటునకు హద్దులు: తూర్పు : మెట్లు, లిఫ్టు, కారిడార్, దక్షిణం : ఓపెన్ టు స్కై పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై

ఆర్.కృష్ణ, అడ్వకేట్,
డోర్ నెం.30-22-69, ఏలూరురోడ్డు, విజయవాడ-520002.
ఫోన్ నెం: 9885942416

ప్రకటన

నా క్లయింటు ICICI Home Finance Company Limited, విజయవాడ వారి సంజాయిషీ పొంది ఇందు మూలంగా యావన్మందికి తెలియచేయునది ఏమనగా.

ఈదిగువ షెడ్యూలు దాఖలాఆస్తిని ది.**16-08-2024**న శ్రీ విజయవాడ సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో దస్తావేజు **నెం.69622/2024**రుగా రిజిష్టరు కాబడిన పార్టీషన్ దస్తావేజు రీత్యా సి-షెడ్యూలు ఆస్తి **శ్రీ సుంకర మణికుమార్ గారికి** సంక్రమించబడి తదాది సదరాస్తిని సర్వ సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములతో నిర్వివాదముగా అనుభవించుచున్నారని తెలుపుచున్నారు.

యిట్టిస్థితిలో ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని **శ్రీ సుంకర వెంకటేశ్వరరావు గారి కుమారుడు సుంకర మణికుమార్ గారు** హామీగా ఉంచి ఋణసౌకర్యం పొందుట కొరకు ICICI Home Finance Company Limited, విజయవాడ వారికి అభ్యర్థన చేసియున్నారు.

కావున ఎవరికైననూ ఈ దిగువ షెడ్యూలు ఆస్తిపై గాని, ఎవరికైననూ, చట్టరీత్యా చెల్లుదుగు క్లయిములు గాని, మరి ఏవిధమైన అభ్యంతరములు గాని, ఉన్న యెడల, వారు ఈ ప్రకటన తేది నుండి 07 రోజుల లోపుగా లిఖితపూర్వక ఆధారములతో తెలియపరచగలరు. సదరు గడువు తేదీలోగా చట్ట ప్రకారము చెల్లదుగు ఎటువంటి అభ్యంతరములుగాని రానియెడల, షెడ్యూలు ఆస్తిని నిర్వివాద ఆస్తిగా ఎంచి, నా క్లయింటు షెడ్యూలు ఆస్తిని హామీగా స్వీకరించి, ఋణ సదుపాయము కలుగజేయుదురు. ఆ దర్మిలా వచ్చు ఎట్టి అభ్యంతరములు, క్లయిములు గానీ, చట్టపరంగా బైండు చేయజాలవనియు, నా క్లయింటు షెడ్యూలు ఆస్తిపై పొందు హామీ మరియు తనఖా హక్కులను భంగము చేయజాలవ నియూ, ఇందుమూలముగా తెలియచేయటమైనది.

షెడ్యూలు

యన్.టి.ఆర్. జిల్లా, శ్రీ పటమట సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన విజయవాడ, పటమట డి.నెం.70, సబ్ డివిజన్ దాఖలా రీ.సర్వే.నెం.70/1సి, డోర్‌నెం.62-4-22ర్లు దాఖలా చ.గ.148.26లలో అనిర్దిష్టపు జాయింటు హక్కు గల చ.గ.49.42లు స్థిరాస్తి అందలి చ.అ. 1260.0లు ప్లింతేరియాతో గ్రౌండ్ ఫ్లోర్ మొత్తము ప్లాటు, సదరు ప్లాటుకు సంబంధించిన యావత్ హక్కులతో సహా.

1వ అయిటం: స్థలమునకు హద్దులు: తూర్పు:కన్నా వెంకయ్యగారి ఆస్తి, దక్షిణం:పొనమాల ఓంకారంగారిఆస్తి, పడమర: మున్సిపల్ రోడ్డు ఉత్తరం:నడక దారి

2వ అయిటం: ప్లాటునకు హద్దులు: తూర్పు : మెట్లు, లిఫ్టు, కారిడార్, దక్షిణం : ఓపెన్ టు స్కై పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై

ఆర్.కృష్ణ, అడ్వకేట్,
డోర్ నెం.30-22-69, ఏలూరురోడ్డు, విజయవాడ-520002.
ఫోన్ నెం: 9885942416

BEFORE THE HON'BLE DY.REGISTRAR OF CHITS/ARBITRATOR AT NALGONDA
Dispute No. 438 of 2024

Between:
M/s.Margadarsi Chit Fund Private Limited, Banch Miryalaguda, Rep. by its Foreman/Branch Manager **-Disputant**
AND
KSR Traders & others **- Opponents**
To,
03. Mr. Garikapati Vamsi Kirshna, S/o.Tulasidas Age:43 years, Occ:Builder, R/o.Flat.No.104, Padmavathi Towers, Chillakallu (V) Jaggaiahpet (M) Krihna Dist.
05. Ms. Garikapati Krishna Sowjanya W/o.Vamsi Krihna, Age: 36 years, Occ: Property Holder, R/o.Flat. No.104, Padmavathi Towers, Chillakallu (V) Jaggaiahpet (M) Krishna Dist.

Whereas the above named disputant filed the above dispute for **Rs. 25,04,922.00** against all the Opponents for non payment of Subscriptions U/s. Chit Fund Acts, 1982. You are hereby required to appear before the Deputy Registrar/Arbitrator, Muncipal Complex at Nalgonda in person or through an Advocate on **19-02-2025 at 11-00 A.M.** as to show-cause why this application should not be complied with. Also take notice that in default of your appearance on the above mentioned date and time, the case will be disposed off on its merits as exparte.

By order of the Dy. Registrar of Chits/Arbitrator

Sd/- Dy.Registrar of Chits/Arbitrator
Nalgonda. District Registrar Office
Muncipal Complex, Nalgonda.

BEFORE THE HON'BLE DY.REGISTRAR OF CHITS/ARBITRATOR AT NALGONDA
Dispute No. 464 of 2024

Between:
M/s.Margadarsi Chit Fund Private Limited, Banch Miryalaguda, Represented by its Foreman/Branch Manager **- Disputant**
AND
P. Shankar Reddy & others **- Opponents**
To,
04. Ms. Boddu Vasavi, W/o. Amarnath, Age: 34years, Occ:Property Holder, R/o. Flat.No.408, Green Woods Apartments, Ballemvari Street, Ramavarappadu, Vijayawada of NTR Krishna Dist.

Whereas the above named disputant filed the above dispute for **Rs.19,40,481.00** against all the Opponents for non payment of Subscriptions U/s. Chit Fund Acts, 1982. You are hereby required to appear before the Deputy Registrar/Arbitrator, Muncipal Complex at Nalgonda in person or through an Advocate on **19-02-2025 at 11-00 A.M.** as to show-cause why this application should not be complied with. Also take notice that in default of your appearance on the above mentioned date and time, the case will be disposed off on its merits as exparte.

By order of the Dy. Registrar of Chits/Arbitrator

Sd/- Dy.Registrar of Chits/Arbitrator
Nalgonda. District Registrar Office
Muncipal Complex, Nalgonda.

CHANGE OF SUR NAME

I, Kandhimalla Suresh Kumar (Old Sur Name), S/o. K. Mohana Rao, R/o. D.No. 41-5-8/1, Old Police Station St., Opp. Ideal School, Krishnalanka, Vijayawada, NTR Dist.-520 013. A.P. I, declare that I, have changed my sur name as **KANDIMALLA SURESH KUMAR** (New Sur Name). Here after my name is known and called as **KANDIMALLA SURESH KUMAR.**

సేల్‌డీడ్ డాక్యుమెంట్స్ పోయినవి

విజయవాడ సిటీ, శ్రీరామచంద్రనగర్, ఫ్లాట్ నెం.304, వసంత నివాస్, ఎన్.టి.ఆర్. జిల్లా నివాసినైన **ఐ.వి.సుబ్బారావు, తండ్రి ఐ. వెంకటేశ్వరరావు,** హిందువు, వయస్సు 60సం॥లు. నాకు సంబంధించిన సేల్‌డీడ్ డాక్యుమెంట్స్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం షాద్‌నగర్, రంగారెడ్డిజిల్లానందు రిజిస్టర్ కాబడిన **డాక్యుమెంట్ నెం. 3346/2006, ది. 17-01-2025** నాడు మా ఇంటివద్దనుండి దగ్గరలో ఉన్న జిరాక్స్ షాపుకు వెళ్ళి జిరాక్స్ తీయించుకొని తిరిగి వస్తుండగా మార్గమధ్యలో పోయినది. సదరు డాక్యుమెంట్స్ ఎవరికైనా దొరికినచో పై అడ్రస్సుకుగాని లేదా ఈ క్రింది ఫోన్ నెం. **9440394484**కు తెలుపగలరు.

బాల్యవివాహాలు చట్టవ్యతిరేక నేరం

విశాలాంధ్ర-గన్నవరం: బాల్యవివాహాలు చట్ట రీత్యా నేరమని ఐసీడీఎస్‌సీ డీపీఓ వెంకట లక్ష్మీ అన్నారు. శు క్రవారం బాలల దినోత్సవం సందర్భంగా స్థానిక బాలిక కొన్నత పాఠశాలలో బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. బాలికల అక్రమ రవాణా, బాల్యవివా హలపై అవగహన కల్పించారు. బాల్య వివాహాలతో కలిగే నష్టాలు వారి ఆరోగ్య సమస్యలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు తులసి, శివ కుమారి, రత్న కుమారి, శివ పార్వతి, వి.సంతోష్, ఉపాధ్యాయులు, బాలికలు పాల్గొన్నారు.

ప్రారంభమైన సబ్ జోన్ క్రీడలు

విశాలాంధ్ర-గన్నవరం: బాలుర ఉన్నత పాఠ శాల క్రీడా ప్రాంగణం లో శుక్రవారం బాలుర సబ్ జోన్ క్రీడలు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. పోటీల సీనియర్ ఖో ఖో కోర్ట్‌ను బాలుర ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు గొట్టం వెంకట రవి బాబు ప్రారంభిం చగా, వాలీబాల్ కోర్ట్‌ను వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కేఎీఆర్ కిషోర్ ప్రారంభించారు. ఎనిమిది క్రీడాంశాలకు సంబంధించి గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు మండలాల నుంచి సుమారు 350 మంది బాలురు పోటీలలో పాల్గొన్నారు. శనివారం జూనియర్స్ విభాగంలో పోటీలు జరుగుతాయని కృష్ణా జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం కార్యదర్శి సిహెచ్. చంద్రశేఖరరావు తెలిపారు. సంఘం అధ్యక్షులు పి.వెంకటేశ్వరావు, ఉపాధ్యక్షులు బీఎస్ రామ చంద్రుడు, సబ్ జోన్ కార్యదర్శి ఎస్.వెంకటేశ్వరావు, సలహాదా రుదు ఎస్.సుబ్బారావు, గన్నవరం వ్యాయామ విద్య ఉపా ధ్యాయులు ధనియాల నాగరాజు, షేక్ మీరా సాహెబ్, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కార్గో సేవలు సద్వినియోగించుకోవాలి

విశాలాంధ్ర - చల్లపల్లి: ఆర్టీసీ బస్టాండ్లో కార్గో సేవలను చల్లపల్లి పరిసర గ్రామాల ప్రజ లు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రజా రవాణా అధికారిణి వి. వాణిశ్రీ అన్నారు. శుక్రవారం చల్లపల్లి బస్ స్టాండ్‌లోని ఆర్టీసీ కార్గో కార్యాలయాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో నాణ్యమైన, వేగవంతమైన సేవలు ఆర్టీసీ కార్గో ద్వారా అందిస్తున్నామన్నారు. వ్యాపార సంస్థల యజమానులు, ప్రజలు ఆర్టీసీ కార్గో సేవలను వినియోగించుకో వాలన్నారు. చల్లపల్లి బస్టాండ్ పరిసరాలను పరిశీలించారు. బస్టాండ్కు వచ్చివెళ్లే ఆర్టీసీ బస్సులను పరిశీలించి డ్రైవర్లతో మాట్లాడారు.

జాతీయ బాలికల దినోత్సవం

విశాలాంధ్ర - విజయవాడ స్పోర్ట్స్: జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా చైల్డ్ ఫండ్ వారి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు షేక్ యూసుఫ్, చైల్డ్ ఫన్ నుండి ఎం చంద్రశేఖర్ అనూష పాల్గొని జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

15వ రోజుకు వ్యాన్ డ్రైవర్ల సమ్మె

విశాలాంధ్ర -పెనమలూరు: తాడిగ డప మున్సిపాలిటీ తడి పొడి చెత్త సేకరించే వ్యాన్ డ్రైవర్లకు 3 నెలలు అవుతున్న జీతాలు వేయకపోవడంతో జనవరి 10 నుండి 42 మంది కార్మికులు సమ్మె బాట పట్టారు. శుక్రవారం యనమలకుదురు లాకులు సెంటర్లో చేపట్టిన నిరసన కార్యక్రమంలో త్రిమూర్తులు మాట్లాడుతూ ఇప్ప టికే యలమలకుదురు. కానూరు. పోరంకి. తాడిగడప రోడ్లమీద కాలనీ వద్ద చెత్త కుప్పలుగా దర్శనమిస్తున్నాయి.

మొవ్వలో జాతీయ బాలిక దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర -కూచిపూడి: మొవ్వ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోశుక్రవారం బాలిక దినోత్సవ వేడుకలను నిర్వహిం చారు. అంగన్వాడి కేంద్రాల ఆధ్వ ర్యంలోమొవ్వ లోని శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ హైస్కూల్లో నిర్వహించిన సమావేశంలో కౌమార బాలికలకు పలు సూచనలు ఇచ్చారు. సిడిపిఓడి సుధారాణి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బాలికలకువిద్య యొక్క ప్రాధాన్యత పై పలు సూచనలు చేశారు. కౌమార బాలికలు వ్యక్తిగత పరిశుభ్రతను, పరిసరాల పరిశుభ్రతను పాటించటమే కాకుండా సమతుల ఆహారం తీసుకొని ఆరోగ్యవంతులుగా ఉండాలని సూచించారు. పెద్దలు ఒత్తిడి తెచ్చారని బాల్యవివాహాలు చేసుకోరాదని దీనిపై సమీపంలోని మహిళా పోలీసులకు కానీ అంగన్వాడీ కార్యకర్తలకు కానీ గ్రామపంచాయితీ కార్యాలయాల్లో కానీ సమాచారం అందించి వాటిని నిరోధిం చాలని పిలుపునిచ్చారు. చైల్డ్ హెల్ప్ లైన్ 1098 పై అవగాహన కల్పిం చారు. ప్రధానోపాధ్యాయురాలు సూర్య దేవర శ్రీదేవి, సెక్టార్ సూపర్వైజర్ ఏనుగు పుణ్యవతి, అంగన్వాడి కార్య కర్తలు ఎన్ గోపి, జి లక్ష్మి, కే నాగమణి లతోపాటు పరువు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థినిలతో ప్రదర్శన నిర్వహించారు.

హోల్ సేల్ మెడికల్ డీలర్స్ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఆలిండియా అసోసి యేషన్ ఆఫ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అధ్యక్షులు జగన్నాథ్ షిండే 75వ జన్మదినోత్సవం సందర్భంగా శుక్రవారం విజయవాడ నక్కల్ రోడ్డులోని యూనిటీ హాస్పిటల్లో రక్తదానం శిబిరం నిర్వహించారు. ది కృష్ణా జిల్లా హోల్ సేల్ డ్రగ్గిస్ట్ అండ్ కెమిస్ట్ హోల్ సేల్ డీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో పలువురు డీలర్లు పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కృష్ణా జిల్లా డ్రగ్గిస్ట్ అండ్ కెమిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు సీసీ కేశవరావు, కార్యదర్శి పల్లపోతు మురళీకృష్ణ (కొండపల్లి బుజ్జి), కోశాధికారి గర్రె సురేష్ మాట్లాడుతూ ఏఐసీడీఏస్ అధ్యక్షుడిగా, మహారాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడిగా జగన్నాథ్ షిండే అమో ఘమైన సేవలు అందించారని ప్రశంసించారు. జాతీయ స్థాయిలో డీలర్ల సమస్యల పరిష్కారానికి షిండే ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ఆయన జన్మదినోత్సవం సంద ర్భంగా దేశవ్యాప్తంగా రక్తదాన శిబిరాలు, సేవ కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేసి సమాజ సేవలో భాగమైన ప్రతి సభ్యుడికి నాయకులు అభినందనలు తెలిపారు.

ఫార్మసీ కళాశాల విద్యార్థిని విజయం

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: స్థానిక గుడ్లవల్లేరులోని వి. వి. ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మ స్యూటికల్ సైన్సెస్ కళాశా లలో ఎం ఫార్మసీ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని మొహమ్మద్ మైమున్నీసా ఈనెల 22,23తేదీలలో నిర్మలా ఫార్మసీ కళాశాల, మంగళగిరిలో నిర్వహించిన అంతర్జా తీయ సదస్సులో పాల్గొని విజయం సాధించింది. ఈ సదస్సులో నొప్పుల నుండి ఉపశమనం పొందడానికి వినియోగించే నిపోఫామ్ మరియు పారాసిటమాల్ ఔషధాల మోతాదును నిర్ణయించే పద్ధతులపై ఈ-పోస్టర్ను ప్రదర్శించి మొదటి స్థానంలో నిలిచింది. విద్యార్థినికి మొమెంటోతో పాటు ప్రశంసా పత్రం బహుకరించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఏ. లక్ష్మణ్ రావు తెలిపారు. అధ్యాపకులు డాక్టర్ ఎస్ కె. అమినాబీ, డాక్టర్ పి .రవిష, డాక్టర్ టి. ప్రశాంతి, డాక్టర్ టి. బాలకృష్ణ, బి. సత్య శ్రీ, టి. శ్రావణి, వి.ఎల్. వినోద్ కుమార్, డాక్టర్ ఎ. సాయి ధాత్రి, డాక్టర్ వి. రజని, కె.పరిమళ అభినందించారు.

సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే వర్ల

విశాలాంధ్ర- పెదపారుపూడి: మండలంలోని వెంట్రప్రగడ గ్రామంలో ఎంజిఎన్ ఆర్ఇజిఎస్ నిధులతో నిర్మించిన సిమెంట్ రోడ్లును పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నియోజకవర్గ స్థాయిలో 462 రోడ్లను నిర్మించటం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల శాఖ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు, ఎంపీడీఓ టీ సీతా మహాలక్ష్మి, తహసీల్దార్ వై రంగారావు, పంచాయతీరాజ్ ఏఈ డి రామ్మోహన్, పంచాయతీ కార్యదర్శి సాగర్ రాణి, తదితరులు పాల్గొన్నారు.

అధునాతన ఫీచర్లతో ఒప్పో రెనో13 సిరీస్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న రెనో13 సిరీస్ 5జీని ఒప్పో ఇండియా అధికారికంగా విడుదల చేసింది. స్మార్ట్‌ఫోన్ అనుభవాన్ని పునర్నిర్వచించేలా దీన్ని తయారు చేశారు. దీనిలోని మీడియాటెక్ డైమెన్సిటీ 8350 ఎస్ఓసీతో శక్తినిచ్చే ఫ్లాగ్‌షిప్ స్థాయి కెమెరా సిస్టమ్‌ను కలిగి ఉంది. ఇమేజింగ్, ప్రొడక్టివిటీ రెండింటినీ అందించేలా అత్యాధునిక ఏఐ ఫీచర్లు కలిగిన, రెనో13 సిరీస్ అసాధారణమైన పనితీరును అందించేలా తయారు చేశారు. తన అల్ట్రా డ్యూరబుల్ డిజైన్‌తో, ఈ సిరీస్ రెనో13, రెనో13 ప్రో సహ.. నీరు, ధూళి నిరోధకత కోసం ఐపీ66, ఐపీ68, ఐపీ69 సర్టిఫికేషన్లను కూడా కలిగి ఉంది. ఈ స్మార్ట్‌ఫోన్‌లు ఇప్పుడు మెయిన్‌లైన్ రిటైల్ అవుట్‌లెట్‌లు, ఒప్పో ఇ-స్టోర్, ఫ్లిప్‌కార్ట్ ద్వారా కొనుగోలుకు అందుబాటులో ఉన్నాయి.

హెల్త్ క్లినిక్‌కు బల్లలు, కుర్చీలు వితరణ

విశాలాంధ్ర -కూచిపూడి: మొవ్వ మండలం కూచిపూడి సచివాలయ ప్రాంగణంలోని మొవ్వ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్ర పాలనలో గల విలేజ్ హెల్త్ క్లినిక్‌కు రోగులు కూర్చోవడానికి వీలుగా 15వేల రూపాయల విలువగల మూడు సిమెంట్ బల్లలు తోపాటు కార్యాలయంలో వినియోగానికి ఐదు కుర్చీలను బహూకరించారు. ఆరోగ్య కార్యకర్త కె.రామాంజనేయులు చొర వతో మాజీ సర్పంచ్, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పాలకమండలి పూర్వపు సభ్యులు వై కే డి ప్రసాదరావు జ్ఞాపకార్థం ఇద్దరు కుమారులు ఏలేశ్వరపు సీతారామాం జనేయులు, ఏలేశ్వరపు శ్రీనివాస్ రెండు సిమెంట్ బల్లలు అందజేశారు. అలాగే, కూచిపూడి రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు, మొవ్వ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యుడు, ఆరోగ్య కార్యకర్త కత్తి కరామాంజనేయులు (రాజా) ఒక సిమెంట్ బల్లతో పాటు 5 కుర్చీలను అందజేయగా వాటిని శుక్రవారం ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ భర్త కొండవీటి అమరబాలే శ్వరరావు, రెండవ వార్డు పాలక మండలి సభ్యుడు కాపూరి పూర్ణచంద్ర శర్మ, గ్రామస్తులు సోమ యాజుల మురళీకృష్ణ,కాటూరి శ్రీకాంత్, అయినంపూడి శివ రామప్రసాద్, మద్దాల కామేశ్వరరావు, సచివాలయ ఏఎన్ఎం వసుంధర, ఆరోగ్య కార్యకర్త కె రాజా తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఆర్యవైశ్యసంఘం ఉపాధ్యక్షునిగా మొగిలేశ్వర గుప్తా

విశాలాంధ్ర - చల్లపల్లి: కృష్ణాజిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షునిగా వ్యాపారవేత్త, సేవాతత్పరుడు విస్సం శెట్టి మొగిలేశ్వర గుప్తా నియమితు లయ్యారు. ఈ మేరకు ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు సన్నిధి నాగసాయి శ్రీనివాస్ (సాయి) నియామక ఉత్తర్వులు అందచేశారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందంజలో ఉండే గుప్తా జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షునిగా నియమితులు కావ టంతో పలువురు సన్మానించారు. చల్లపల్లి ఎస్ఐ పివిఎస్. సుబ్రహ్మణ్యం, విశ్రాంత డీఎస్పీ కె.హరిరాజేం ద్రబాబు, జనసేన నేతలు అడపా రాంబాబు, గంగిశెట్టి రాజేంద్ర, ఎం.రంజిత్ కుమార్, ఉరిమి మణికాంత్, ఆర్యవైశ్య సంఘం నేతలు వరదా చంద్రం, విస్సంశెట్టి ధనుంజయరావు, హరీష్ తదితరులు ఉన్నారు.

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికుల ధర్నా

విశాలాంధ్ర- విస్సన్నపేట టౌన్: ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కూలీరేట్లు పెంచేలా చర్యలు తీసుకోవాలని శుక్రవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో విస్సన్నపేటలో కార్మికులు ధర్నా చేశారు. స్థానిక పౌరసరఫరాల గోదాము వద్ద జరిగిన ఈ ధర్నాలో సంఘం రాష్ట్ర సమితి సభ్యుడు మర్సకట్ల త్యాగరాజు మాట్లాడుతూ, ప్రభుత్వం కూలీలతో కూలీ రేట్ల విషయమై ఒప్పందం చేసుకుం దని, ఈ ఒప్పందం అమలు దిశగా ఆదేశాలు జారీ చేయాల్సిన అవసరం ఉందన్నారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరల నేపథ్యంలో కూలీల జీవనం కష్టంగా మారిందనే విషయాన్ని ప్రభుత్వం వెంటనే గుర్తించి, చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే రాష్ట్రవ్యాప్త ఆందోళన చేపట్టనున్నట్లు హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు వెంకటేశ్వరరావు, సాంబయ్య, నాగార్జున, బాలకృష్ణ, గోపి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల అనుబంధ విద్యతో విజ్ఞానం మెరుగు

విశాలాంధ్ర -పెనమ లూరు: పరిశ్రమల అనుబంధ విద్య విద్యార్థుల విజ్ఞానాన్ని పెంచుతుందని, సిద్ధార్థ అకాడమీ పరిశ్రమల విద్యనందించి విద్యార్థుల ప్రగతికి కృషి చేస్తుందని ఎస్ఏజిటిఈ అధ్యక్షుడు ఎం రాజయ్య అన్నారు. కానూరు వీఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల నందు రీసెర్చ్ కాన్ క్లేవ్ 2025 - ఇండస్ట్రీఅకాడమిక్ మీట్ ను శుక్రవారం నిర్వహించారు. నూతన ఆవిష్కరణలు, సంకేతిక పురోగతికి విద్యారంగం, పరిశ్రమల మధ్య సహకారాన్ని పెంపొందించడం అవసరమని తెలిపారు. ఈ సదస్సుకు ప్రముఖ ప్రపంచ సంస్థల నుండి విశిష్ట అతిథులు హాజరయ్యి విద్యార్థులకు మంచి సందేశాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, వివిధ కళాశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అక్రమ లేఔట్లకు నోటీసులు

విశాలాంధ్ర- కంచికచర్ల: మండల పరిధిలో అనధికారిక లేఔట్ లు గుర్తించి వాటికి మండల తాసిల్దార్ జాహ్నవి నోటీసులను జారీ చేశారు. ప్రభుత్వ రెవెన్యూ యొక్క ఆదాయాన్ని గండి కొడితే ఉపేక్షించేది లేదు.ఈ సందర్భంగా కంచికచర్ల మండల తహసిల్దార్ పి జాహ్నవి మాట్లాడుతూ నిబంధన లకు విరుద్ధంగా ఉన్న లేఅవుట్లపై చర్యలు తీసుకుంటానని తెలిపారు. అక్రమంగా వేసిన లేఔట్ ల పై నోటీసులు జారీ చేసి సదరు సర్వే నెంబర్లను బ్లాక్ లో పెడతామని హెచ్చరిం చారు. వ్యవసాయ భూమిని కమర్షియల్ (నాన్ అగ్రిక ల్చర్ ల్యాండ్)గా మార్చాలంటే కన్వర్షన్ ప్రక్రియ తప్పనిసరి.

సీపీని కలిసిన ఏసీపీలు

విశాలాంధ్ర-విజయ వాడ క్రైం: విజయవాడ పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర బాబును నూతన ఏసీపీలు ఎస్.కిరణ్‌కుమార్, డి.పవన్‌కుమార్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన సాధారణ బదిలీల భాగంగా విజిలెన్స్ ఎన్ఫోర్స్‌మెంట్ శ్రీకాకుళం నుంచి డిఎస్పీగా విధులు నిర్వహిస్తూ ఎస్.కిరణ్‌కుమార్ ఎస్‌బీ. ఏసీపీగా, సౌత్ ఏసీపీగా డి.పవన్‌కుమార్ నియమితులైయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సీపీని మర్యాదపూర్వకంగా కలిసిన అనంతరం వారి కార్యాలయాల్లో బాధ్యతలు స్వీకరించారు.

జాతీయ బాలికల దినోత్సవం

విశాలాంధ్ర-పెదపారుపూడి: మండలంలోని వెంట్రప్రగడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని కిషోరి బాలికలతో ఐ సి డీ ఎస్ సూపర్వైజర్ ఎం శివ నాగమణి అధ్యక్షతన శనివారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ బేటీ బచావో, బేటీ పఢావో లో భాగంగా బాలికలు బాగా చదువుకుని ప్రయోజకులు కావాలని అన్నారు. అదేవిధంగా కిషోరి బాలికలు తమలతాము రక్షించుకోవడానికి ఎటువంటి ఆపద వచ్చిన 10 98, 112, 118, హెల్ప్ లైన్ నెంబర్లకు ఫోన్ చేసి తక్షణమే సహాయం పొందవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, మహిళా పోలీసులు, హెల్త్ సిబ్బంది, అంగనవాడి సిబ్బంది, కిషోరి బాలికలు, తదితరులు పాల్గొన్నారు.

డబ్ల్యుఈఎఫ్ గ్లోబల్ లైట్‌హౌస్ నెట్‌వర్క్‌లో చేరిన సియట్ చెన్నై ప్లాంట్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ప్రముఖ భారతీయ టైర్ తయారీదారు సియట్, వరల్డ్ ఎకనామిక్ ఫోరం గ్లోబల్ లైట్‌హౌస్ నెట్‌వర్క్‌లో భాగంగా దాని చెన్నై ప్లాంట్ ద్వారా గుర్తింపు పొందడంతో ఒక ముఖ్యమైన మైలురాయిని సాధించింది. ఈ ప్రతిష్ఠాత్మక గౌరవాన్ని అందుకున్న ప్రపంచంలోనే మొట్టమొదటి టైర్ బ్రాండ్ సియట్. గ్లోబల్ లైట్‌హౌస్ నెట్‌వర్క్‌లో చెన్నై ప్లాంట్ చేరిక సియట్ యొక్క హలోల్ సౌకర్యం విజయంపై ఆధారపడి ఉంది. ఇది ప్రపంచంలోనే మొట్ట మొదటి టైర్ సౌకర్యం. అటువంటి విశిష్టతను సాధించిన సియట్ యొక్క రెండవ సౌకర్యంగా గుర్తింపు పొందింది. ఈ విజయంపై ఆర్పీజీ గ్రూప్ వైస్ చైర్మన్ అనంత్ గోయెంకా మాట్లాడుతూ, చెన్నై ప్లాంట్‌ను డబ్ల్యు ఈఎఫ్ లైట్‌హౌస్‌గా గుర్తించడం సియట్ కి ఒక గొప్ప మైలురాయి అని, ఇది ఈ ప్రతిష్ఠాత్మక నెట్‌వర్క్‌లో చేరిన తమ రెండవ సౌకర్యాన్ని సూచిస్తుందని పేర్కొన్నారు.

బాలికలు స్వశక్తితో ఎదగాలి

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం : కృష్ణా విశ్వవిద్యాలయం ఎన్ ఎస్ ఎస్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన జాతీయ బాలికా దినోత్సవం కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజి ప్రధాన ఆచార్యులు ఆచార్య ఎన్. ఉష పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉష మాట్లాడుతూ కాలానుగుణంగా బాలికల ఆలోచనా సరళి మార్చుకోవాలని, సామాజిక మాధ్యమాల ప్రభావానికి లోనుకాకుండా జీవితాన్ని తీర్చిదిద్దుకోవాలన్నారు. ఫార్మసీ కళాశాల విభాగాధిపతి ఆచార్య మారుతీ మాట్లాడుతూ మహిళల్లో పెరుగుతున్న చైతన్యానికి కృష్ణా విశ్వవిద్యాలయం చక్కని ఉదాహరణ అన్నారు. మహిళా ఉద్యోగులు, మహిళా విభాగాధిపతులు, మహిళా విద్యార్థినిలు అధిక సంఖ్యలో ఉన్న విషయాన్ని ఆయన ప్రస్తావించారు.

నాలుగు గంటల్లోనే కిడ్నాప్ కేసు ఛేదించిన పోలీసులు

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: విజయవాడ పాత ప్రభుత్వ ఆస్పత్రికి వైద్యం కోసం వచ్చిన ఓ తండ్రి నుంచి రెండేళ్ల బాలుడిని కిడ్నాప్ చేసిన కేసును నాలుగు గంటల్లోనే విజయవాడ పోలీసులు ఛేదించారు. ఏలూరుకు చెందిన ఓ వ్యక్తి గత నెల 25వతేదీన తన భార్యకు వైద్యం కోసం విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చారు. ఈనెల 23వతేదీన తన ముగ్గురు పిల్లలతో కలిసి ప్రభుత్వ ఆస్పత్రి వెయిటింగ్ రూమ్ వద్ద ఉండగా,

బాలుడికి తండ్రి పాలు తీసుకురావడానికి వెళ్లారు. తిరిగి వచ్చే వచ్చేలోపు మూడవ సంతానం అయిన రెండేళ్ల బాలుడిని గుర్తుతెలియని దుండగులు కిడ్నాప్ చేశారు. దీంతో కుటుంబ సభ్యులు గవర్నర్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర్‌బాబు ఆదేశాల మేరకు డీసీపీ గౌతమీ షాలి, సౌత్ ఏసీపీ బంగారురాజు పర్యవేక్షణలో గవర్నర్‌పేట సీఐ నాగ మురళి వారి సిబ్బందితో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా అనుమానితురాలిని పోలీసులు గుర్తించారు. కేవలం నాలుగు గంటల్లోనే కేసు ఛేదించిన పోలీసులను సీపీ రాజశేఖరబాబు అభినందించారు.

నలుగురు బాలికలను కాపాడిన పోలీసులు

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: విజయవాడలో ఒకే రోజు ఇళ్ల నుంచి వెళ్లిన నలుగురు బాలికలను పోలీసులు కాపాడారు. తక్షణమే స్పందించి బాలికలను రక్షించారు. విజయవాడలో నలుగురు బాలికల మిస్సింగ్ కేసు తీవ్ర కలకం రేపింది. ఈఘటన విజయవాడ అజిత్‌సింగ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. న్యూ రాజరాజేశ్వరి పేటకు చెందిన ముగ్గురు బాలికలు గురువారం రాత్రి మిస్సింగ్ అయ్యారు. దీని వారి కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మరో ఘటనలో వీరికి సంబంధంలేని మరో బాలిక మిస్సింగ్ కేసు నమోదైంది. దీంతో ఒక్కసారిగా ఉలిక్కిపడిన పోలీసులు తక్షణమే స్పందించి వేగంగా దర్యాప్తు ప్రారంభించారు. విజయవాడ పోలీస్ కమిషనర్ ఎస్వీ.రాజశేఖర్‌బాబు ఆదేశాలతో అజిత్‌సింగ్‌నగర్ సీఐ వెంకటేశ్వర్లు నాయక్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి బాలికల కోసం గాలింపులు చేపట్టారు. కుటుంబ సభ్యులను నుంచి బాలికల వివరాలు సేకరించారు. సోషల్ మీడియా ప్రభావంతోనే బాలికలు మిస్సింగ్ అయినట్లు పోలీసులు గుర్తించారు. ఇన్‌స్టాగ్రాంలో పరిచయం చేసుకున్న ముగ్గురు యువకులు బాలికలను ప్రలోభపెట్టినట్లు పోలీసులు గుర్తించారు. దీంతో వేగంగా పావులు కదిపిన పోలీసులు గుంటూరు జిల్లా తెనాలి సమీపంలోని ఓ ప్రాంతం లో ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్నారు. బాలికలను కాపాడిన వారి తల్లి దండ్రులకు అప్పగించారు. అదుపులోకి తీసుకున్న ముగ్గురు యువ కులను పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. బాలికలను విజయవాడ నుంచి బెంగుళూరు, హైదరాబాద్, తీసుకెళ్లే దుకు యత్నించినట్లు జరుగుతున్న ప్రచారం పై దర్యాప్తు చేస్తున్నామని ఏసీపీ స్రవంతి రాయ్ తెలిపారు. అజిత్‌సింగ్‌నగర్ ప్రాంతంలోనే మరో బాలిక మిస్సింగ్ ఛేదించామన్నారు. ఆ బాలిక స్కూల్ తల్లిదండ్రులు మందలించడం వల్ల ఇంట్లో నుంచి వెళ్లిందని తెలిపారు. న్యూ రాజరాజేశ్వరీపేటలోనే ఆ బాలికను గుర్తించామని, తల్లిదండ్రులకు అప్పగించామని తెలిపారు.

ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌కు ఏపీ బాల, బాలికల జట్లు ఎంపిక

విశాలాంధ్ర - విజయవాడ స్పోర్ట్స్ : ఫిబ్రవరి 10వ తేదీ నుండి 17వ తేదీ వరకు పశ్చిమ బెంగాల్లోని బోల్పూర్లో జరగనున్న 44వ జూనియర్ నేషనల్ ఆర్చరీ చాంపియన్షిప్కు ఆంధ్రప్రదేశ్ జట్లను ఏపీ ఆర్చరీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చెరుకూరి సత్యనారాయణ ప్రకటించారు. అంతర్ జిల్లాల ఆర్చరీ చాంపియన్షిప్ లో ప్రతిభ కనబరిచిన ఆర్చర్లను ఆంధ్రప్రదేశ్ జట్టుకు ఎంపిక చేశామన్నారు. రికర్వ్ (బాలురు) విభాగం : కె. తరుణేష్ జత్య, ఆర్. సాయిమౌర్య, వెంకట సాయి మణిదీప్ రెడ్డి, ఎం జయేంద్ర నాయుడు బాలికల విభాగం : టి. భువన రాజేశ్వరి, టి. వైష్ణవి, కె. యుక్తశ్రీ, పూజిత.

కాంపౌండ్ (బాలురు) విభాగం : పి. త్రినాథ్ చౌదరి, టి. గణేష్ మణిరత్నం, కే బుద్దేశ్వర రావు, పి చరణ్ శ్రీకర్. బాలికల విభాగం : యమ్. సూర్య హాసిని, బి. షణ్ముకి నాగసాయి, కె. రిషికీర్తన, బి. ప్రియవైష్ణవ.

7 నుంచి జీ తెలుగులో ఎన్నాళ్లో వేచిన హృదయం

విశాలాంధ్ర - విజయవాడ లబ్బీపేట : జీ తెలుగు మరో కొత్త సీరియల్తో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆసక్తికరమైన కథ, కథనంతో రూపొందుతున్న సరికొత్త సీరియల్ ఎన్నాళ్లో వేచిన హృదయం జనవరి 27న ప్రారంభం కానుందని సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. బాధ్యతలు, బంధాలే ప్రధానంగా సాగే అందమైన ప్రేమకథ ఎన్నాళ్లో వేచిన హృదయం సోమవారం నుంచి శనివారం వరకు మధ్యాహ్నం 2:30 గంటలకు, మీ జీ తెలుగులో ప్రసారమవుతుందన్నారు. ఎన్నాళ్లో వేచిన హృదయం సీరియల్ త్రిపుర (తన్విఁయ) అనే ఒక స్కూల్ టీచర్, వ్యాపారవేత్త అయిన బాలకృష్ణ(చందు గౌడ) మధ్య సాగే కథతో రూపొందుతోందన్నారు . కారు ప్రమాదంతో మానసిక వైకల్యానికి గురైన బాలకృష్ణ ఆరోగ్యం బాగుపడేందుకు అతణ్ని రామాపురం తీసుకొస్తారన్నారు.కుటుంబ బాధ్యతలతో సాగుతున్న త్రిపుర జీవితం బాలతో ఎలా ముడిపడుతుంది? ఇద్దరి జీవితాల్లో వచ్చే సమస్యలేంటి? అనే విషయాలు తెలుసుకోవాలంటే జీ తెలుగులో ప్రసారమయ్యే ఎన్నాళ్లో వేచిన హృదయం సీరియల్ని మిస్ కాకుండా చూసేయాలన్నారు. చందు గౌడ, తన్విఁయ ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా, ముంతాజ్, లక్ష్మణ్, ఉమ, కౌశల్, ప్రసాద్, కరాటే కళ్యాణి, విశ్వ ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. అద్భుతమైన కథాంశం, ఆసక్తికరమైన మలుపులతో సాగే ఎన్నాళ్లో వేచిన హృదయం సీరియల్ మీరూ తప్పక వీక్షించాలన్నారు.

తమ్మన పిచ్చయ్య సత్రాన్ని దేవాదాయ శాఖ స్వాధీనం

విశాలాంధ్ర-మచిలీపట్నం: బలరాం పేటలోని తమ్మన పిచ్చయ్య ధర్మసత్రాన్ని శుక్రవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కృష్ణాజిల్లా ఇన్చార్జి ఎండోమెంట్స్ అసిస్టెంట్ కమిషనర్ మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం డిప్యూటీ కమిషనర్ డి. శ్రీరామ వరప్రసాదరావు రెవిన్యూ, పోలీస్ అధికారుల దేవాదాయ శాఖ అధికారి గోవద కృష్ణారావులు ఈ సత్రాన్ని స్వాధీనం చేసుకున్నారు.11 ఏళ్ళ క్రితం అపర కర్మలకు ఉపయోగించి ఈ సత్రం ప్రాంతం అవుతున్నందున స్వాధీనపరచుకున్నట్టు ఇంచార్జ్ అసిస్టెంట్ కమిషనర్ తెలిపారు. లక్ష్యంతో తమ్మన పిచ్చయ్య ఈ ధర్మసత్రాన్ని నిర్మించారు. అదే లక్ష్యంతో ఈ సత్యాన్ని నిర్వహిస్తామని ఆయన అన్నారు. మెయిన్ రోడ్ ప్రక్కన 616 చదరపు గజాల స్థలాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. విలువైన స్థలాన్ని పరిరక్షించేందుకు ముందుకు వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారులు సమ్మెట ఆంజనేయస్వామి, టీవీవి మోహన్ రావు, ఆకుల కొండల రావు, యార్లగడ్డ శ్రీనివాసరావు, వి ఎన్వి ప్రసాద్, వై శిరీష, కగ్గ శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

సీఎంకు స్వాగతం పలికిన యార్లగడ్డ

విశాలాంధ్ర-గన్న వరం: నాలుగు రోజుల దావోస్ టూర్ తర్వాత.. సీఎం చంద్రబాబు ఒక రోజు ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. ఢిల్లీ పర్యటనలో పలువురు

కేంద్రమంత్రులను కలిశారు. ఆ తర్వాత ఢిల్లీ నుండి ప్రత్యేక విమానంలో గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి ఆయన చేరుకున్నారు. అక్కడ సీఎంకు గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, పలువురు మంత్రులు, అధికా రులు స్వాగతం పలికారు. అనంతరం హెలికాప్టర్‌లో ఉండవల్లిలోని తన నివాసానికి బయలుదేరి వెళ్లారు.

డీఎం స్పందించి సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-అవని గడ్డ: ఏపీ ఎస్ ఆర్టీసీ అవనిగడ్డ డిపో నందు తమ సమస్యలను

డిపో మేనేజర్ హనుమంత రావు స్పందించి పరిష్కరించాలని ఎంప్లాయిస్ యూనియన్ నేతలు నిరసన తెలియజేశారు, శుక్రవారం డిపో కార్యదర్శి ఎం మహేశ్వరరావు మాట్లాడుతూ డిపోలో ఉన్న సమస్యలపై డిపో మేనేజర్ కి గతంలో పలుమార్లు వినతి పత్రం సమర్పించినప్పటికీ ఏ విధమైనటువంటి స్పందన లేదని దీనితో ఉదయం నుండి ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ధరించి విధులకు హాజరై నిరసన తెలియజేస్తున్నామని అన్నారు, అక్రమ చార్జిషీట్లు పనిష్మెంట్లు వెంటనే రద్దు చేయాలని తమకు నచ్చిన వారికి డ్యూటీలు బుక్ చేసి స్పేర్ ఉన్న వారి చేత బలవంతంగా లీవులు రాయించుకుంటున్నా రని బస్సులను సకాలంలో డ్యూటీ కి ఇప్పించాలని బస్సుల కండిషన్ మెరుగుపరచాలని కోరారు,

మల్టీ అసెట్ అలోకేషన్ ఫండ్‌ను ప్రారంభించిన ఎల్ఐసి మ్యూచువల్ ఫండ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ప్రసిద్ధ ఫండ్ హౌస్‌లలో ఒకటైన ఎల్ఐసి మ్యూచువల్ ఫండ్, ఈక్విటీ, డెట్, బంగారంలో పెట్టుబడి పెట్టే ఓపెన్ ఎండ్ స్కీమ్ అయిన ఎల్ఐసి ఎంఎఫ్ మల్టీ అసెట్ అలోకేషన్ ఫండ్‌ను ప్రారంభించింది. కొత్త ఫండ్ ఆఫర్ ఈ నెల 24న ప్రారంభమై ఫిబ్రవరి 7న ముగుస్తుంది. ఈక్విటీ, ఈక్విటీ సంబంధిత ఇన్‌స్ట్రుమెంట్‌లు, డెట్, మనీ మార్కెట్ ఇన్‌స్ట్రుమెంట్‌లు, గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్‌ల యూనిట్ల వైవిధ్యభరితమైన పోర్ట్‌ఫోలియోలో పెట్టుబడి పెట్టడం ద్వారా దీర్ఘకాలిక మూలధన పెరుగుదలను సృష్టించడం ఈ పథకం యొక్క పెట్టుబడి లక్ష్యమని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు.

శాంతి సౌఖ్యాలకై కల్యాణోత్సవం

వేముల హజరత్తయ్య గుప్తా

విశాలాంధ్ర-విజయ వాడ: సర్వ జనుల శాంతి సౌఖ్యాలు కాంక్షించి ప్రతి సంవత్సరం

క్రమం తప్పకుండా శ్రీ వేంకటేశ్వర స్వామి వార్ల కల్యాణోత్సవం పూర్ణానంద పేట శ్రీ కోదండరామ దాశాంజనేయ స్వామివార్ల ఆలయ ప్రాంగణంలో దాదాపు 37 సంవత్సరాల క్రితం పులిపాటి దుర్గా రావు, కోటేశ్వరమ్మ దంపతులచే శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని ప్రతిష్ఠించగా , వారి వారసులు దుర్గాప్రసాద్ విజయకుమారి, సాయిరామ్ ఉషారాణి దంపతులు స్వామి వార్ల అభిషేకం, కల్యాణోత్సవం జరిపిస్తున్నారని, ఆలయం లో ప్రతి పూజా కార్యక్రమాలు విశేషంగా ,వేడుకగా జరుపుకుం టామని, భక్తులు విరివిగా పాల్గొని వారి కోర్కెలు నివేదించుకొని సత్ఫలితాలు పొందుతు దటం ఆనందదాయకమైన విషయం అని, ప్రముఖ సామాజిక ఆధ్యాత్మికవేత్త ఆలయ ట్రస్టీ కన్వీనర్ వేముల హజరత్తయ్య గుప్తా సందేశమిస్తూ ప్రతి ఒక్కరూ భక్తి భావాలు కలిగి వుండాలని తెలిపారు.

స్టాండింగ్ కమిటీ ఎన్నికకు 17 నామినేషన్లు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగర పాలక సంస్థ స్థాయి సంఘం(స్టాండింగ్ కమిటీ) ఎన్నికకు 17 మంది కార్పొరేటర్లు నామినేషన్లు దాఖలు చేశారని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్, స్టాండింగ్ కమిటి ఎన్నికల అధికారి చల్లా ఓబులేసు శుక్రవారం తెలిపారు. నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ ఎన్నికలకు ఈ నెల 16న నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని, ఫిబ్రవరి 3న ఎన్నిక జరుగుతుందని తెలిపారు. 22 నుంచి 24 వరకు 17 మంది నామినేషన్లు దాఖలు చేశారని తెలిపారు. నామినేషన్లను ఈ నెల 27న ఉదయం 11 గంటల నుంచి స్క్రూటీని చేసి, అనంతరం అర్హత కలిగిన నామినేషన్లను ప్రకటిస్తామని తెలిపారు. నామినేషన్లను వరుసగా పోతురాజు సమత, కొమ్మినేని కోటేశ్వరరావు, పఠాన్ రిహాన, దూపాటి వంశీబాబు, గోపి(శ్రీనివాస్‌లు దాఖలుచేశారని తెలిపారు.

జిల్లా మహాసభలకు తరలిన ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్

విశాలాంధ్ర-మంగళగిరి : గుంటూరు నగరంలో జరిగిన ఆటోడ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) జిల్లా మహాసభకు మంగళగిరి నుంచి ఏఐటీయూసీ, ఆటో డ్రైవర్స్, వర్కర్స్ యూనియన్ నాయకులు శుక్రవారం ఉదయం తరలివెళ్లారు. ఆటో కార్మి కుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఈ మహాసభ జరగ నున్నదని ఏఐటీయూసీ గుంటూ రు జిల్లా సహాయ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, నియోజక వర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ తెలిపారు.

ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం

విశాలాంధ్ర-కాకుమాను : ఐసీడీఎస్ కాకుమాను సెక్టార్ ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవం శుక్రవారం అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలికలకు నిర్వహించిన వివిధ ఆటలపోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఎంఈఓలు కేఎఫ్ కెన్నడీ, విజయ భాస్కర్‌లు పాల్గొని బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు సత్యం, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వెంకాయమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

పట్టణాన్ని ప్రగతి బాట పట్టించాలి : చీఫ్ విప్ జీవీ

విశాలాంధ్ర - వినుకొండ : భారీ నిధులతో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలతో వినుకొండ పట్టణం రూపురేఖలు మారబోతున్నాయని, సాధారణ పరిపాలన శాఖ నుంచి వచ్చిన రూ.కోటి 54 లక్షలు, రూ. 150 కోట్ల తాగు నీటి పథకం పునరుద్ధరణతో పట్టణాన్ని ప్రగతిబాట పట్టించాలని అధికారులను ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆదేశించారు. ఆలస్యం, అలసత్వానికి ఏమాత్రం తావు లేకుండా అభివృద్ధి పనులు శరవేగంగా జరిపి పట్టణాన్ని సర్వాంగ సుంద రంగా తీర్చిదిద్దాలని స్పష్టం చేశారు. ఈ మేరకు శుక్రవారం మున్సిపల్ విభాగానికి సంబంధించి ఆయన సమీక్ష నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్, డీఈ విష్ణుమూర్తి, శానిటరీ, పట్టణ ప్రణాళిక, రెవెన్యూ అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు. జీవి మాట్లాడుతూ వినుకొండ మున్సిపల్ సాధారణ నిధులు నుంచి రూ.1.54 లక్షలతో 14 అభివృద్ధి పనులను మంజూరు చేసి టెండర్లు పిలవాల్సిందిగా అధికారులను ఆదేశించారు. పట్టణంలో ప్రతి కాలనీ చివరి వరకు విద్యుత్ స్తంభాలు వేసి బల్బులు అమర్చాలని ముఖ్యమైన కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాల న్నారు. అవసరమైన చోట్ల బస్ షెల్టర్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అలానే రూ.150 కోట్లతో రక్షిత మంచినీటి పథకం 2019లో గత టీడీపీ ప్రభుత్వ ంలోనే మంజూరు చేయిస్తే ఇప్పటి వరకు పనులు ప్రారంభం కాలేదని వెంటనే కొత్త డీపీఆర్‌లు తయారు చేయించి టెండర్లు పిలవాలని అధికారులకు సూచించారు. అభివృద్ధి పనులు, ప్రజలకు సంక్షేమం అందించే విషయంల మున్సిపాలిటీలో అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని, క్రమ శిక్షణ ఉల్లంఘించడం గాని అవినీతి అక్రమాలకు పాల్పడితే క్షమించనని హెచ్చరించారు.

రహదారులు కమ్మేస్తున్న పొగ మంచు

విశాలాంధ్ర- దుగ్గిరాల: తెనాలి విజయవాడ ప్రధాన రహదారిపై పొగ మంచుతో రహదారులు మూసుకు పోతున్నాయి. మండల కేంద్రమైన దుగ్గిరాల పాతలాకుల వద్ద శుక్రవారం ఉదయం దట్టమైన పొగ మంచు ఏర్పడి ప్రయాణం ముందుకు ఎలా సాగాలో తెలియని పరిస్థితి ఎదురవుతుందని వాహనదారులు అంటున్నారు. ఉదయం ఎనిమిది గంటలైనా లైట్లు వేసుకుని వెళ్లే పరిస్థితి ఎదురవుతుందన్నారు. గమ్యానికి వెళ్లాలనే తొందరలో రహదారులు పై ఎలాంటి పరిస్థితి ఎదురవుతుందోనని వాహనదారులు భయాం దోళన చెందుతున్నారు. కనీసం పది మీటర్లు దూరంలో ఉన్నా ఎదుటి వాహనాలు కనబ డటం లేదని, వేగంగా వచ్చే వాహనాలు ప్రమాదాలు బారిన పడుతున్న వారు అనేక మంది ఉంటున్నారు. పొగ మంచు ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా చిన్న పిల్లల వరకు పొగ మంచులో వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్నారు.

పోటాపోటీగా భాష్యం ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: లక్ష్యసాధనకు పట్టుదల, కృషి, కఠోర శ్రమ తోడైతే విజయం మీ సొంతమవుతుందని భాష్యం విద్యాసంస్థల ఛైర్మన్ భాష్యం రామకృష్ణ అన్నారు. శుక్రవారం భాష్యం విద్యాసంస్థల ఆధ్వర్యంలో భాష్యం రామసేతు క్యాంపస్ సమీపంలోని జెవిఆర్ స్పోర్ట్స్ అకాడమీలో భాష్యం ప్రీమియర్ లీగ్ సెంట్రల్ లెవల్ టీ20 క్రికెట్ టోర్నమెంట్ బిపిఎల్ 2024-25లో భాగంగా జరుగుతున్న క్రికెట్ పోటీలు ఐదో రోజుకు చేరుకున్నాయి. ఉదయం క్వార్టర్ ఫైనల్స్ మ్యాచ్లో హైదరాబాద్ హైలాండర్స్- 2 జట్టుతో ఈస్ట్ గోదావరి ఎంపరర్స్-2 జట్టు తలపడగా హైదరాబాద్ హైలాండర్స్ జట్టు-2 జట్టు విజయం సాధించింది. పోటీల్లో గెలుపొందిన జట్టుకు ఛైర్మన్ భాష్యం రామకృష్ణ ట్రోఫీలను అందజేశారు. భాష్యం విద్యాసంస్థల వైస్ ఛైర్మన్ భాష్యం హనుమంతరావు, భాష్యం విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ భాష్యం సాకేత్రామ్ పాల్గొన్నారు.

ధూళిపాళ్ళ, పరిటాల వర్ధంతి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: సంగండైరీ వ్యవస్థాపకులు, మాజీ మంత్రి ధూళిపాళ్ళ వీరయ్య చౌదరి, మాజీ మంత్రి పరిటాల రవీంద్రల వర్ధంతి కార్యక్రమం స్థానిక టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు, జోన్ 5 ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర హాజరై వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. భూస్వాముల కు వ్యతిరేకంగా పేద ప్రజల కోసం పోరాడిన యోధుడు ధూళిపాళ్ళ వీరయ్య చౌదరి రైతు పక్షపాతి, పాడి గేదెల ద్వారా కుటుంబాలను పోషించుకోవచ్చని నిరూపించిన వ్యక్తి సంగండైరీ ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించారన్నారు. పార్టీ కోసం పరిటాల రవీంద్ర చేసిన సేవలను కొని యాడారు. టీడీపీ నాయకులు కసుకుర్తి హనుమంతరావు, వేములకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-మంగళగిరి : ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను కొల్లిపర మండలం నాగరాజు పాలెం కోటయ్య కొట్టు సెంటర్‌లో టీడీపీ ఏమినేని యశ్వంత్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహి ంచారు. తొలుత కేక్ కట్ చేసి అల్పాహారం, బాణాసంచా కాల్పులతో అంగరంగ వైభవంగా చేశారు. కార్యక్రమంలో మోర్ల నాగరాజు, మోర్ల రామకృష్ణ, పాగోలువాసు, మొగల నాగేశ్వరరావు, మోర్ల సాంబయ్య, ఉయ్యూరు మస్తాన్, మోర్ల గణేష్, నారగాని సురేష్, ఉయ్యూరు చంద్రం తదితరులు పాల్గొన్నారు.

కామర్స్ విభాగంలో జాతీయ సదస్సు

విశాలాంధ్ర-మంగళగిరి : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని కామర్స్ అండ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో యూజీసీ సహకారంతో రెండు రోజుల జాతీయ సదస్సును నిర్వహిస్తున్నట్లు సదస్సు డైరెక్టర్ ఆచార్య ఆర్.శివరాం ప్రసాద్ తెలిపారు. అడ్వాన్సెస్ ఇన్ బిజినెస్ ఎనలిటిక్స్ అండ్ ఇంటెలిజెన్స్ అనే అంశంపై ఫిబ్రవరి 14, 15 తేదీలలో ఈ సదస్సు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ మేరకు సదస్సు బ్రోచర్‌ను శుక్రవారం వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.గంగాధరరావు, రెక్టార్ ఆచార్య కె.రత్న షీలా మణి, రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహచలం, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎం.సురేష్ కుమార్ తదితరులు ఆవిష్కరించారు. శివరాం ప్రసాద్ మాట్లాడుతూ సదస్సు నిర్వహణకు పరిశోధన పత్రాలను ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు, పారిశ్రామిక వేత్తలు, విదేశీయులు, తమ పరిశోధన పత్రాలను ఫిబ్రవరి 10లోగా పంపాలని సూచించారు. దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ఆచార్య వి.వెంకటే శ్వర్లు, విభాగం అధ్యాపకులు డాక్టర్ కనకదుర్గ, డాక్టర్ విష్ణు, పాల్గొన్నారు.

భారతరత్న కర్పూరీ ఠాగూర్‌కు నివాళి

విశాలాంధ్ర-మంగళగిరి : భారతరత్న కర్పూరీ ఠాగూర్ జయంతి ముగింపు ఉత్సవాల సందర్భంగా మంగళగిరిలోని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో శుక్రవారం ఠాగూర్ చిత్రపటానికి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు, పలువురు బీసీ సంఘ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేసన శంకర్రావు మాట్లాడుతూ వెనుకబడిన తరగతులకు చెందిన అతి సాధారణ కుటుంబంలో పుట్టి, అంచలంచెలుగా ఎదిగి, రెండుసార్లు బీహార్ ముఖ్యమంత్రిగా పనిచేసి, భారత అత్యున్నత పురస్కారమైన భారతరత్నను పొందిన, పేదలు-బడుగుల ఆరాధ్య దైవం కర్పూరీ ఠాగూర్‌ను కొనియాడారు. ఆయన సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం 2024లో అత్యున్నత పురస్కారమైన భారతరత్నను ప్రకటించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మర క్రాంతి కుమార్, కోలా అశోక్, మల్లాపురం కనకారావు, కొమ్మవరపు భానుప్రసాద్, అన్నవరపు బ్రహ్మయ్య, పారేపల్లి మహేష్, కాగితాల స్వాతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పశు ఆరోగ్య శిబిరాల్లో వైద్య సేవలు పొందాలి

విశాలాంధ్ర-బొల్లాపల్లి : పాడి రైతులందరూ ఉచిత పశు ఆరోగ్య శిబిరాల ద్వారా తమ పశువులకు తగిన వైద్య సేవలు పొందాలని పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పయ్యావుల శ్రీనివాసమూర్తి అన్నారు. మండలంలోని రేమిడిచర్ల గ్రామంలో శుక్రవారం పశు ఆరోగ్య ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. పయ్యావుల శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ లేగ దూడ లకు పాముల మందు, పశువులకు జలగ మందు, గొర్రెలు, మేక లకు నట్టల నివారణ మందు, గొర్రెలు, మేకలకు మశూచి టీకాలు, పెరటి కోళ్లకు కొక్కెర వ్యాధి టీకాలు, పశువులలో గర్భకోశ వ్యాధులకు చికిత్సలు అందించనున్నామన్నారు. పశువులలో జలగ వ్యాధి నివారణ మందులు వాడకం ద్వారా పాల దిగుబడి పెంపొందే అవకాశాలు ఉన్నాయన్నారు. లేగ దూడలలో ఏలిక పాముల నివారణ ద్వారా మరణాలు అరికట్టవచ్చునని ఆయన తెలిపారు. పశు వైద్యసిబ్బంది, కూటమి నాయకులు, పాడిరైతులు పాల్గొన్నారు.

ప్రగతి నివేదికలు తయారుచేయాలి

విశాలాంధ్ర-నూజెండ్ల : పాఠశాలలకు కావలసిన మౌలిక సదుపాయాలను గుర్తించి విద్యా కమిటీ సమా వేశాలు నిర్వహించి పాఠశాల ప్రగతి నివేదికలను తయారుచేయాలని పల్నాడు జిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వరదా సుబ్బారావు అన్నారు. మండలం లోని స్థానిక మండల కేంద్రంలో పాఠశాలల అభివృద్ధి ప్రణాళికలు, ఆవాస విద్యా ప్రణాళికలపై శిక్షణా కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ప్రతి పాఠశా లలో తప్పనిసరిగా మౌలిక వసతులు ఉండేలా చూసుకోవాలని, మోడల్ స్కూల్ ప్రతిపాదనలకై ప్రతి పాఠశాలలోని విద్యార్థుల సంఖ్యను యుడైజ్ ప్రకారం సరిచూసుకోవాలని సూచించారు. మండల విద్యాశాఖాధికారి నలబోలు రవిచంద్ర, ఏఎల్ఎస్పీ శ్రీనివాసరావు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

హమాలీ కూలీలకు పనిభద్రత కల్పించాలి : ఏఐటీయూసీ

విశాలాంధ్ర-పెదకూరపాడు : హమాలీ కూలీలకు పని భద్రత కల్పించాలని నియోజక వర్గ ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు మునగోటి శ్రీనివాసరావు అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులో శుక్రవారం సివిల్ సప్లై గోడౌన్ దగ్గర హమాలీలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ సివిల్ సప్లై యాజమాన్యం ప్రభుత్వం సివిల్ సప్లైలో పనిచేస్తున్న హమాలీలకు పనిభద్రత ప్రతి నెల 10వ తేదీన కమీషన్ జమ చేయాలని, అలాగే కొత్తగా పనిలో చేరిన వారికి పీఎఫ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు తేల ప్రసాదు, సుధాకర్, చిన్ని రతన్ రాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాదర్బార్ వినతికి స్పందించిన మంత్రి లోకేష్

విశాలాంధ్ర-తాడేపల్లి : ముక్కు మీద కణితితో అల్లాడుతున్న చిన్నారికి ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా చికిత్స అందించి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆ చిన్నారికి అండగా నిలిచారు. గుంటూరు జిల్లా తాడేపల్లికి చెందిన చిన్నారి అబ్దుల్ గత కొంతకాలంగా ముక్కుమీద కణితితో అల్లాడుతున్నాడు. ఉండవల్లి ప్రజాదర్బార్ ద్వారా మంత్రి లోకేష్‌ను కలిసిన చిన్నారి తల్లి దండ్రులు నూర్ అహ్మద్, పఠాన్ అల్లాబి.. తమ కుమారుడి ముక్కు మీద ఉన్న కణితి తొలగించేందుకు ఆపరేషన్ అవసరమని, వైద్య సాయం అందించాలని విజ్ఞప్తిచేశారు. తక్షణమే స్పందించిన మంత్రి నారా లోకేష్ చిన్నారి సమస్యను పరిష్కరించాలని సిబ్బం దికి ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా శస్త్ర చికిత్స నిర్వహించిన వైద్యులు కణితిని తొలగించారు. మంత్రి నారా లోకేష్ సాయంతో తమ కుమారుడు కోలుకున్నాడని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం వైద్య మిత్ర బృందం కుటుంబాన్ని కలిసి పరామర్శించారు. బాబు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ విజయ ప్రకాష్, టీం లీడర్‌బాలస్వామి, తాడేపల్లి వైద్యమిత్ర కె.సూర్యనారాయణ పాల్గొన్నారు.

పేదల భూముల కోసం కామ్రేడ్ బావిరెడ్డి పోరాటం

విశాలాంధ్ర - కొల్లూరు : పేదలు రైతులు, రైతు కూలీల సంక్షేమం కోసం చల్లపల్లి జమీందా రుకు వ్యతిరేకంగా బావిరెడ్డి చేసిన పోరాటాలు అజరామరంగా నిలిచిపోతాయి. జమిందారి అకృత్యాలకు వ్యతిరేకంగా ఇళ్లు, వాకిలి, భార్య, బిడ్డలను వదిలి అనునిత్యం జమీందారి కబంధ హస్తాల్లో ఉన్న లంక భూముల కోసం బావిరెడ్డి అలుపెరగని పోరాటం చేశారు. జమీందారి కుతంత్రాలకు ఎదురొడ్డి నిలిచి నిరంతరం ఆనాడు తన సహచర పాతతరం కమ్యునిస్టు నాయకులతో కలిసి బావిరెడ్డి వెంకటేశ్వరరావు సాగించిన పోరాటఫలంతోనే వారి చెర నుంచి పంట భూములు రైతుల చేతికి దక్కడానికి మూల కారణం. చల్లపల్లి జమిందారుకు వ్యతిరేకంగా గాజుల్లంక రైతులు జరిపిన విప్లవాత్మక పోరాటం రాష్ట్రంలోనే సంచలనం సృష్టించింది. భూమికోసం, భుక్తి కోసం, పేద ప్రజల అభ్యున్నతికోసం ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా, ఇబ్బందులు ఎదురైనా, నమ్మిన సిద్ధాంతం కోసం తుదిశ్వాస వరకు కమ్యూనిస్టుగానే జీవించిన ఆదర్శ కమ్యునిస్టు, బావిరెడ్డి వెంకటేశ్వరరావు నాటి తెనాలి తాలూకా, కొల్లూరు మండలంలోని ఆవులవారి పాలెంలో1920లో జన్మించారు. కొల్లూరులో ప్రాథమిక విద్యనభ్యసించిన ఆయన ఎస్ఎస్ఎల్సీ చదువుతున్న రోజుల్లోనే జాతీయ భావావేశం అబ్బింది. స్వతంత్ర పోరాట గాథలతో ప్రభావిత లయ్యారు. 1936-38 సంవత్సరంలో గుంటూరు ఏసీ కళాశాలలో చదువుతున్న రోజుల్లో ఆనాటి కాంగ్రెస్ సోషలిస్టు భావాలు గల పులుపుల శివయ్య, మానికేని బసవ పున్నయ్య, ప్రతాప రామసుబ్బయ్య, తుమ్మల వెంకట్రామయ్యలతో పరిచయమైంది. స్వాతంత్రో ద్యమంలో ఆనాటి గ్రామ పెత్తందార్ల ఆగ్రహానికి గురయ్యారు. గుంటూరులో జరిగిన కమ్యునిస్టు పార్టీ మహాసభలో పాల్గొని ఆపార్టీలో చేరారు. బ్రిటీష్ ప్రభుత్వ అనుచరుడైన చల్లపల్లి రాజాతో పోరాటానికి సిద్ధపడ్డారు. భావిరెడ్డి జమిందారు తనవికాని లంక భూములను అమ్మి సొమ్ము చేసుకునేందుకు ప్రయత్నించగా, కమ్యు నిస్టు పార్టీ నాయకులు చల్లపల్లి నారాయణరావుతో కలసి లంక గ్రామాలలో పోరాటం సాగించారు. ఉద్యమంలో ఎన్నో కేసుల్లో నిందితుడయ్యారు. ప్రభుత్వ సహాయంతో జమీందారు, రహస్య జీవితం గడుపుతున్న బావిరెడ్డిఅజ్ఞాతంగానే నాయకత్వం వహిస్తూ ఎదుర్కొన్నారు. జమీందారుకు అండగా ఉన్న పోలీసు యంత్రాంగం రంగంలోకి దిగి అమాయకులైన రైతు కూలీలపై దౌర్జన్యం చేశారు. రైతు కూలీలు ప్రతిఘ టించడంతో పోలీసులు కాల్పులు నిర్వహించారు. 1947 ఏప్రియల్ 10వ గాజుల్లంకలో ఉద్య మించిన రైతు కూలీల రక్తం కృష్ణ నీటిలో కలసి ప్రవహించింది. పోలీసుల కాల్పుల్లో వీరనారి బావిరెడ్డి వియమ్మ (45), సనక సుబ్బారావు (25), మత్తి సుబ్బారావు (18), తాడిశెట్టి వెంకటేశ్వరరావు (12), అమరులయ్యారు. కృష్ణానదీ తీరంలోని గాజుల్లంకలో చల్లపల్లి జమిందారుకు వ్యతిరేకంగా జరిగిన పోరాటం రాష్ట్రంలోనే సంచలనం కల్గించింది. పట్టువిడవని విక్రమార్కునిలాగా భావిరెడ్డి వెంకటేశ్వరరావు, కామ్రేడ్ నిమ్మగడ్డ బాలభాస్కరరావు, సనక పోతయ్య, చందన వెంకటేశ్వరరావు, కమ్మెల కనక దుర్గయ్యలలో ఉద్యమాన్ని ఉధృతం చేశారు. ప్రభుత్వం శాంతిభద్రతల పేరుతో సాయుధ పోలీసు దళాలను లంకలపైకి పంపింది. భావిరెడ్డి ఇల్లును చుట్టు ముట్టారు. అరెస్టు చేసి తెనాలి, రేపల్లె, విశాఖ, బళ్లారి, జైళ్లకు పంపారు. అస్వ స్థతకు గురికావడంతో వైద్య కోసం విడుదల చేశారు. జమిందారు కక్షకట్టి హత్యకేసులో నిందితుని చేశారు. మరల రహస్య జీవితంలోలంక భూములు, బంజరు భూముల పోరాట ఉద్యమాలను భావిరెడ్డి కొనసాగించారు. జమిందారు ముఠాలను ఎదుర్కొం టూ, పేదప్రజల పక్షాన ఉండి లంక గ్రామాల్లో తాలుకాలో కమ్యూనిస్టు పార్టీ అభ్యున్న తికి కృషి చేసిన ఆదర్శ కమ్యునిస్టు బావిరెడ్డి వెంకటేశ్వర రావు. బావిరెడ్డి తుది శ్వాస వరకు కమ్యూనిస్టు సిద్ధాంతాల కోసమే కృషి చేశారు. అన్ని పార్టీల వారి అభిమానం పొందిన ఆయన జనవరి 24న మృతి చెందారు. నేటితరం కమ్యునిస్టులు వారిని స్ఫూర్తిగా తీసుకొని సమ సమాజ నిర్మాణం కోసం కృషి చేయాడానికి మార్గదర్శకంగా నిలిచారు.

నేటి నుంచి నవదిన ప్రార్థనలు

విశాలాంధ్ర-రెంటచింతల: ఫిబ్రవరి 2న జరగనున్న 175వ కానుకమాత తిరునాళ్ల ఉత్సవాలను నేటి నుండి ఆరంభిస్తున్నట్లు విచారణ గురువు ఫాదర్ వైవెల్ మర్రెడ్డి తెలిపారు. శుక్రవారం మాచర్ల ఫాదర్ కొమ్మారెడ్డి రఫేల్ రెడ్డి చర్చి ప్రాంగణంలో జెండా ఎగురవేసి వేడుకలకు శ్రీకారం చుట్టారు. శుక్రవారం నుండి రెంటచింతల అన్ని కాలనీ చర్చిలలో నవదిన ప్రార్థనలు జరుగుతాయి. 175 ఏళ్ల ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు సుమారు రూ. 5 కోట్లు వెచ్చి ంచి చర్చిని ఆధునీకరించినట్లు వెల్లడించారు. గురజాల డీఎస్పీ జగదీష్, కారంపూడి సీఐ శ్రీనివాసరావు, స్థానిక ఎస్సై నాగార్జున కానుకమాత చర్చి ప్రాంగణాన్ని పరిశీలించారు. చర్చి ఫాదర్ వైవెల్ మర్రెడ్డి సమావేశం ఏర్పాటు చేశారు. తిరునాళ్ల సందర్భంగా ప్రాంగణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. డ్రోన్ కెమెరాలు ఎగురవేసి పరిస్థితి సమీక్షించారు. తగిన బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు.

GENERAL NOTICE

IN THE COURT OF THE HON'BLE I ADDL. CIVIL(SENIOR DIVISION)JUDGE:: GUNTUR

Creditor I.P. No.:1 / 2025

BETWEEN :

Chittineni Rattamma, W/o.Appa Rao, R/o. Pallapadu (V),Vatticherukuru (Md), Guntur Dist. ....Petitioner

And

1)Taati Padmavathi, W/o.Satyanarayana, 2)Taati Anka Raju, S/o.Late Satya Narayana, 3)Taati Naga Lakshmi Tirupatamma, W/o.V. Suresh Babu, All are R/o.Pallapadu(V),Vatticherukuru(Md),Guntur Dist., 4)Kurra Naga Raju, S/o.Mallikarjuna Rao, R/o. Neerukonda(V), Mangalagiri(Md),Guntur Dist.,5)The Official Receiver, Zilla Court Campus, Guntur.

....Respondents

పైనెంబరు ఐ.పి లోని పిటీషనరు, 1వ రెస్పాండెంటును ఇన్‌సాల్వెంటుగా డిక్లేర్‌చేసి మరియు ఆర్-1 నుండి ఆర్-3 వారు ఆర్-4 అయిన కుర్రా నాగరాజు పేరుతో ది.25-07-2024 వ్రాసిన విక్రయ దస్తావేజు నెం:5153/2024, యస్.ఆర్.ఒ. ప్రత్తిపాడు దస్తావేజును రద్దుపరచి, దస్తావేజు తాలూకా ఆస్తిని ఆర్-5 వారి కోర్టులో వేలంవేసి తనబాకీ ఇప్పించవలసినదిగా కొరుచూ పిటీషన్ దాఖలుచేయగా సదరు పిటీషన్ పై ఎవరికైన ఏవిధమైన అభ్యంతరములు ఉన్నను తెలుపుకొన వలసినదిగా శ్రీ కోర్టు వారు జనరల్ నోటీసు నిమిత్తము **ది:12-02-2025**కి వాయిదావేసినారు. కావున ఆరోజున **ఉ.గం.10-30ని.**లకు ఆక్షేపణలు ఉన్నవారు పైకోర్టు వారి ఎదుట హాజరై తెలుపుకొన గలరు. లేనిచో మీపరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:**12-02-2025**

నాయుడు విజయ భాస్కర్,

పిటీషనరు తరపు అడ్వకేట్,గుంటూరు,సెల్: 9848057541

వినుకొండలో పరిటాల వర్ధంతి

విశాలాంధ్ర - వినుకొండ : పరిటాలకు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే మక్కెన, కూటమి నాయకులులి మాజీమంత్రి, దివంగత పరిటాల రవీంద్ర వర్ధంతి కార్యక్రమం శుక్రవారం వినుకొండలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో పరిటాల రవీంద్ర చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, కూటమి నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వినుకొండ విష్ణుకుండినగర్ కాల్వ కట్టపై ఉన్న ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. వెన్నెల సూపర్ మార్కెట్ వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే మక్కెన ప్రారంభిం చారు. అనంతరం మక్కెన మాట్లాడుతూ పరిటాల రవి 20వ వర్ధంతి కార్యక్రమాన్ని ప్రజల సమక్షంలో ఘనంగా నిర్వహించడం అభినంద నీయమన్నారు. ఎన్నికలు కాగానే కార్యకర్తల్ని, నియోజకవర్గాన్ని మరిచిపోయే బొల్లా బ్రహ్మనాయుడు వంటివారు పరిటాలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

విశాలాంధ్ర-నూజెండ్ల : ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే మండలం అభివృద్ధి పథంలో ఉంటుందని ఎంపీపీ మేడం జయరామిరెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మేడం జయరామి రెడ్డి అధ్యక్షతన శుక్రవారం మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఆయా శాఖల పనితీరు, వారి శాఖలో ప్రగతి నివేదికలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించ డానికి జరిగే ఈ సమావేశానికి అధికారులు గైర్హాజరు కావడం తగదన్నారు. జల్‌జీవన్ మిషన్ ద్వారా గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. జడ్పీటీసీ సభ్యులు జడ్డా సుబ్బులు రామయ్య, మండల పరిషత్ అభివృద్ధి అధికారి పావులూరు ఉమాదేవి, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి మాలకొండయ్య, పశువైద్యాధికారి శివాజీ, ఏపీఓ ఆంజనేయరాజు, పంచాయతీరాజ్ ఏఈ అల్లాభక్షు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఆకాష్, ఎలక్ట్రికల్ ఏఈ సుధాకర్, హౌసింగ్ ఏఈ యలమంద తదితరులు పాల్గొన్నారు.

27 నుంచి జీ తెలుగులో ఎన్నాళ్లో వేచిన హృదయం

విశాలాంధ్ర - గుంటూరు : జీ తెలుగు మరో కొత్త సీరియల్తో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆసక్తికరమైన కథ, కథనంతో రూపొందుతున్న సరికొత్త సీరియల్ ఎన్నాళ్లో వేచిన హృదయం జనవరి 27న ప్రారంభం కానుందని సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. బాధ్యతలు, బంధాలే ప్రధానంగా సాగే అందమైన ప్రేమకథ ఎన్నాళ్లో వేచిన హృదయం సోమవారం నుంచి శనివారం వరకు మధ్యాహ్నం 2:30 గంటలకు, మీ జీ తెలుగులో ప్రసారమవుతుందన్నారు. ఎన్నాళ్లో వేచిన హృదయం సీరియల్ త్రిపుర (తన్వియ) అనే ఒక స్కూల్ టీచర్, వ్యాపారవేత్త అయిన బాలకృష్ణ(చందు గౌడ) మధ్య సాగే కథతో రూపొందుతోందన్నారు . కారు ప్రమాదంతో మానసిక వైకల్యానికి గురైన బాలకృష్ణ ఆరోగ్యం బాగుపడేం దుకు అతణ్ని రామాపురం తీసుకొస్తారన్నారు.కుటుంబ బాధ్యతలతో సాగు తున్న త్రిపుర జీవితం బాలతో ఎలా ముడిపడుతుంది? ఇద్దరి జీవితాల్లో వచ్చే సమస్యలేంటి? అనే విషయాలు తెలుసుకోవాలంటే జీ తెలుగులో ప్రసారమయ్యే ఎన్నాళ్లో వేచిన హృదయం సీరియల్ని మిస్ కాకుండా చూసేయాలన్నారు. చందు గౌడ, తన్వియ ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా, ముంతాజ్, లక్ష్మణ్, ఉమ, కౌశల్, ప్రసాద్, కరాటే కల్యాణి, విశ్వ ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. అద్భుతమైన కథాంశం, ఆసక్తికరమైన మలుపులతో సాగే ఎన్నాళ్లో వేచిన హృదయం సీరియల్ మీరూ తప్పక వీక్షించాలన్నారు.

సౌత్ సెంట్రల్ రైల్వే న్యాయ సలహాదారుడిగా హైకోర్ట్ న్యాయవాది ఉల్లం

విశాలాంధ్ర-సత్తెనపల్లి : సౌత్ సెంట్రల్ రైల్వే న్యాయ సలహాదారుగా హైకోర్టు న్యాయవాది ఉల్లం శేషగిరిరావు నియమితులయ్యారు. ఈ మేరకు న్యాయశాఖ సికింద్రాబాదు న్యాయాధికారి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. నియామానికి కృషిచేసిన కమతం కాశిరెడ్డి, పాపిరెడ్డిలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆయన నియామకం పట్ల న్యాయవాది దివ్వెల శ్రీనివాసరావు, సబ్ కోర్ట్ బగ్గి నరసింహరావు, సీనియర్ న్యాయవాది పిన్నమనేని పాములయ్య, జన విజ్ఞాన వేదిక పల్నాడు జిల్లా అధ్యక్షులు కంబాల శ్రీనివాస్ తదితరులు హర్షం వెలిబుచ్చారు.

ఘనంగా 'ది గుంటూరు మిర్చి కమిషన్ ఏజెంట్స్ అసోసియేషన్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ది గుంటూరు మిర్చి కమిషన్ ఏజెంట్స్ (దిగుమతి) అసోసియేషన్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం మిర్చి యార్డ్ సమీపంలో ఉన్న విఆర్‌కె గార్డెన్ నందు శుక్రవారం వైభవంగా జరిగింది. అధ్యక్షులుగా దాది నరేంద్రబాబు, ఉపాధ్యక్షులుగా జంగా నర్సిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ముక్కాల విజయభాస్కర్‌రెడ్డి, ఉప కార్యదర్శిగా అన్నపురెడ్డి రవి కుమార్, ట్రెజరర్‌గా కర్నూరపు కోటేశ్వరరావులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకార మహో త్సవానికి ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాదారు. మిత్రులుగా ఉన్న స్నేహితులు నేడు అత్యు న్నత స్థాయికి రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. తనకు రాజకీయ భిక్ష పెట్టింది గుంటూరు మార్కెట్ యార్డు అని, అటువంటి మిర్చి యార్డు మన సంస్కృతు లకు సంస్కారాలకు నిలయంగా కీర్తిగడించిందన్నారు. వ్యాపారస్తుల ప్రయోజనాలను కాపాడాల్సిన బాధ్యత తమపై ఉన్న విషయాన్ని మర్చిపోకుండా పని చేయాలని, వ్యాపారులకు, ప్రభుత్వానికి మధ్య వారధులుగా ఉండాలని సూచించారు. ఈ సెడ్ అప్పిరెడ్డి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఎలక్షన్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి, ఎస్.రమేష్, అప్పిరెడ్డి, తోట రామకృష్ణ, అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కుర్రి సాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పశు వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-ఈపూరు : పశు సంపదను వృద్ధి చేసుకు నేందుకు, పశువుల ఆరోగ్య పరిరక్షణ, ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ఉచితంగా గ్రామాల్లో ప్రభుత్వం ద్వారా నిర్వహించే శిబిరాలను సద్వినియోగం చేసుకోవా లని పశు వైద్యాధికారి వి.గోపాల్ నాయక్ అన్నారు. మండలం లోని వనికుంట గ్రామంలో శుక్రవారం జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం సౌజన్యంతో రాష్ట్ర ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువైద్య శిబి రం ద్వారా పశు వైద్య చికిత్సలు, నట్టల నివారణ మందుల పంపిణీ, గర్భ కోశ వ్యాధులకు చికిత్స, పశు వ్యాధి నిర్ధారణ పరీక్షలు, వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరుగుతుందన్నారు. కావున పాడి రైతులు అందరూ ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను సద్విని యోగం చేసుకుని పశుసంపద అభి వృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. పశు వైద్య సిబ్బంది, కూటమి నాయకులు, పాడిరైతులు పాల్గొన్నారు.

మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ

విశాలాంధ్ర-తాడేపల్లి : ఐటీ అండ్ ఎలక్ట్రానిక్స్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో వారి జన్మదినం సందర్భంగా టీడీపీ ప్రాతూరు గ్రామ పార్టీ అధ్యక్షులు అరవపల్లి శ్రీనివాస్ ఆర్థిక సహకారంతో శుక్రవారం సాయంత్రం 30 మంది మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న టీడీపీ తాడేపల్లి మండల రూరల్ పార్టీ అధ్యక్షులు అమరా సుబ్బారావు మాట్లాడుతూ విజన్ ఉన్న యువ నేత నారా లోకేష్ సారథ్యంలోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ తాడేపల్లి మండల ప్రధాన కార్యదర్శి కొల్లి శేషు, ప్రాతూరు టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు అరవపల్లి శ్రీనివాస్, తాడేపల్లి మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు బొర్రా కృష్ణ వందన, చొక్కా ప్రశాంతి, తెనాలి మాణిక్యం, గుంటుపల్లి లక్ష్మి, ప్రాతూరు గ్రామ టీడీపీ, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

పసుపు రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర-దుగ్గిరాల : కోల్డ్‌స్టోరేజీ అగ్ని ప్రమాదం జరిగి సంవత్సరందాటి పోయిన ప్రభుత్వం గానీ, కోల్డ్‌స్టోరేజ్ యాజమాన్యం గానీ, పసుపు రైతులను ఆదుకోలేదని మంగళగిరి నియోజక వర్గ సీపీఐ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు అన్నారు. మండల కేంద్రమైన దుగ్గిరాల పసుపు మార్కెట్ యార్డులో శుక్రవారం కోల్డ్‌స్టోరేజీలో నష్టపోయిన పసుపు రైతులు ట్రైనీ, ఇన్‌చార్జ్ సబ్ కలెక్టర్ స్వప్నిల్ పవార్ జగన్నాథ్‌ను కలిసి రైతుల దగ్గర బాండ్లు తీసుకొని అధికారులకు చూపించారు. యార్లగడ్డ మాట్లాడుతూ కోల్డ్‌స్టోరేజ్ అగ్ని ప్రమాదం జరిగి జనవరి 19తో సంవత్సరం దాటిపోయిందని, రైతులు ఆవేదన పడుతూ ఇప్పుడు పరిహారం అందుతుందని ఆశపడి అధికారులు ఎక్కడికి రమ్మంటే అక్కడికి తిరుగుతూ ఇక్కడ ఏమి విషయం తెలియక మళ్లీ నీరసంగా వెళ్ళిపోతున్నారన్నారు. సంవత్సరం నుంచి తిరుగుతూ ఉన్నారన్నారు. ఇప్పటికి కూడా ప్రభుత్వం ఒక ధరను నిర్ణయించి క్వింటాకు రూ.7 వేలు చొప్పున చెల్లిస్తామని చెప్పి ఒప్పందం జరిగి కూడా నాలుగు నెలలు పూర్తయిందన్నారు. ఇప్పటికి కూడా ఫలానా తారీఖున అమౌంట్ ఇస్తామనేది స్పష్టంగా చెప్పకపోవడం చాలా దురదృష్టకరమన్నారు. అలాగే ఇప్పుడు అధికారులను మేము అడిగితే ఇదే ఫైనల్ వెరిఫికేషన్ ఈ వెరిఫికేషన్ అయిన తర్వాత వెంటనే బాంబే హెడ్ ఆఫీస్ నుంచి ఇన్సూరెన్స్ అమౌంట్ వస్తాయని వెంటనే రైతులకు చెల్లిస్తామని చెబుతున్నారు. అదేవిధంగా ప్రభుత్వం ఇస్తామన్నా అమౌంట్, కోల్డ్‌స్టోరేజ్ యాజమాన్యం ఇస్తామన్నా అమౌంట్ మొత్తం కలిపి ఒకేసారి రైతులు ఖాతాలో వేస్తే బాగుంటుందని ప్రభుత్వాన్ని కోరారు. తహశీల్దార్ ఐ.సునీత, రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ ప్రశాంతి, శివ త్రివేణి, మార్కెట్ కార్యదర్శి శ్రీనివాస రావు, సీపీఐ మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, మంగళగిరి మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, నాయకులు జవ్వాది సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి 10 మందిలో ఒకరికి క్యాన్సర్ : డాక్టర్ అయ్యప్ప శ్రీనివాస్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : నేడు మనం అనుభవిస్తున్న ఆధునిక జీవన శైలి కారణంగా ఈ మధ్య కాలంలో క్యాన్సర్ వ్యాధి ఎక్కువగా వస్తుందని, ప్రతి 10 మందిలో ఒకరికి క్యాన్సర్ సంభవిస్తుందని ప్రముఖ లలితా హాస్పిటల్ సర్జికల్ అంకాలజిస్ట్ డాక్టర్ డాక్టర్ అయ్యప్ప శ్రీనివాస్ పేర్కొన్నారు. లలిత సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత, సీనియర్ న్యూరాలజిస్ట్ డాక్టర్ విజయ, శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి దేవస్థానం అర్చకులు సందివెలుగు కృష్ణల సంయుక్త ఆధ్వర్యంలో పెదకాకాని మండలం వెనిగండ్ల గ్రామం నందు ఉచితంగా గుండె, బ్రెయిన్, క్యాన్సర్‌లకు సంబందించి స్క్రీనింగ్ క్యాంప్ శుక్రవారం నిర్వహించారు. సుమారు 250 మందికిపైగా ఈ క్యాంప్ నందు తమ ఆరోగ్యాన్ని పరీక్షించుకున్నారు. బీపీ, షుగర్, ఈసీజీ, కార్డియాలజీ కన్సల్టేషన్, న్యూరాలజీ కన్సల్టేషన్, క్యాన్సర్ స్పెషలిస్ట్ కన్సల్టేషన్‌లను ఉచితంగా నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం డాక్టర్ అయ్యప్ప శ్రీనివాస్ మాట్లాడుతూ స్త్రీలలో వచ్చే గర్భాశయ కాన్సర్, రొమ్ము క్యాన్సర్లు మాత్రమే కాకుండా అందరిలో వచ్చే లంగ్ క్యాన్సర్, నోటి క్యాన్సర్లు ఎక్కువగా మన దేశంలో వస్తున్నా యని పేర్కొన్నారు. క్యాన్సర్‌ను తొలి దశలోనే గుర్తించడం ద్వారా పూర్తిగా నయం చేయవచ్చన్నారు. చిన్నచిన్న పరీక్షలతో (పాప్‌స్మియర్, మ్యామోగ్రామ్, సిటీ చెస్ట్, ఎండోస్కోపీ, బయాప్సీ) ద్వారా క్యాన్సర్‌ను గుర్తించవచ్చని అన్నారు. కార్యక్రమంలో న్యూరాలజిస్ట్ డాక్టర్ డాక్టర్ దీప్తి, కార్డియాలజిస్ట్ డాక్టర్ ఫణిరాజ్, డాక్టర్ మధు, హెచ్ఆర్ మేనేజర్ అభిషేక్, షాహిద్, మణి కంఠ, ఫార్మసిస్ట్ సిబ్బంది, పారా మెడికల్ సిబ్బంది, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

బీసీ రక్షణ చట్టం కోసం ప్రభుత్వం కృషి

విశాలాంధ్ర-మంగళగిరి : బీసీ రక్షణ చట్టం తీసుకువచ్చేందుకు టీడీపీ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి గొలుసు పార్థసారథి అన్నారు. శుక్రవారం మంగళగిరి లోని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం కార్యాలయాన్ని మంత్రి సందర్శిం చారు. ముందుగా భారతరత్న కర్పూరి ఠాగూర్ జయంతి ముగింపు సందర్భంగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటా నికి మంత్రి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం మంత్రి పార్థసారథి మీడియాతో మాట్లాడుతూ బీసీ రక్షణ చట్టం తీసుకువచ్చేందుకు వివిధ రాష్ట్రా లలో బీసీలకు ఎదుర్కొంటున్న చట్ట, న్యాయపరమైన అంశాలు అమలవు తున్న తీరుపై పరిశీలించి తగిన విధంగా మన రాష్ట్రంలో ఏర్పాటు చేయడం జరుగుతుంద న్నారు. టీడీపీ ప్రభుత్వం బీసీలకు పెద్దపీట వేసి సంక్షేమ పథకాలను చేపట్టి ప్రతి కుటుంబంలో ఒకరిని పారిశ్రామిక వేత్తగా ఎదిగేందుకు కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ, యువతీ యువకు లకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకుజాతీయ, అంతర్జా తీయ సంస్థలతో చర్చించి మన రాష్ట్రానికి వచ్చే విధంగా కృషి చేయటం అభినందనీ యమనీమంత్రి అన్నారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు, రాష్ట్ర యువజన అధ్య క్షులు కుమ్మర క్రాంతి కుమార్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోలా అశోక్, నాయి బ్రాహ్మణ సంక్షేమం రాష్ట్ర అధ్యక్షులు మల్కాపురం కనకారావు పాల్గొన్నారు.

ఘనంగా ఎల్ఐసీ ఏజెంట్స్ వృత్తి పరిరక్షణ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు అమరావతిరోడ్డులోని ఎల్ఐసీ (706) బ్రాంచిలోని ఎల్ఐసీ ఏజెంట్స్ ట్రైనింగ్ హాలు నందు లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఏజెంట్స్ వృత్తి పరిరక్షణ దినోత్సవ వేడుకలను ఎల్ఐసీ ఏజెంట్స్ శుక్రవారం ఘనంగా నిర్వ హించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆల్ ఇండియా లియాఫీ జనరల్ సెక్రెటరీ భీమిశెట్టి మార్కండేయులు మాట్లాడుతూ వృత్తిని తమ ఊపిరిగా చేసుకుని పని చేస్తున్న ఏజెంట్లందరూ కూడా ఐక్యమత్యంతో వృత్తి పట్ల అకింత భావంతో పని చేయాలని పిలుపు నిచ్చారు. పాలసీదారులకు ఎనలేని సేవలు చేస్తున్నారని కొనియాడారు. ఒక్కరోజులోనే 5 లక్షల పాలసీలను చేయించి వెయ్యి కోట్లు రూపాయల ప్రీమియంను వసూలు చేసిన గనత ఎల్ఐసీకే దక్కుతుందన్నారు. వైస్ ప్రెసిడెంట్ తోకల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఏజెంట్లు క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రపంచ స్థాయిలో ఎల్ఐసీ పేరు చిరస్థాయిగా నిలిచి పోవడం గర్వ కారణమన్నారు. ఇది ఏజెంట్ల వల్లే సాధ్యమైందని పేర్కొన్నారు. బ్రాంచి మేనేజర్ ఎస్.శ్రీనివాసన్ మాట్లాడుతూ ఏజెంట్లను ఎల్ఐసీ ఎప్పటికీ మరువదన్నారు. అసిస్టెంట్ బ్రాంచి మేనేజర్ డీవీ కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల సమయంలో ఏజెంట్లను సంస్థ ఆదుకోవాల్సిన అవసరం ఉందని కోరారు. సెక్రెటరీ జగదీష్, ట్రెజరర్ గార్లపాటి శ్రీనివాసరావు, పి.నాగేశ్వరరావు, జయప్రకాష్, జి.శ్రీనివాస రావు, వి.వెంకటేశ్వర రావు, గుంటూరు పరిశుద్ధరావు, ఎన్.నాంచారయ్య, పాల్గొన్నారు.

28 నుంచి రాష్ట్ర స్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బల ప్రదర్శన పోటీలు

విశాలాంధ్ర-రెంటచింతల: కానుక మాత తిరునాళ్ల మహోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి ఏటా నిర్వహించే ఎడ్ల పోటీలు నిలిచి దాదాపు 21 సంవత్సరాలు గడిచిన క్రమంలో ఈసారి ఫిబ్రవరి 2వ తేదీన కానుక మాత దేవాలయం 175 వ వార్షికోత్సవం సందర్భంగా ఎడ్ల పోటీలు పునః ప్రారంభిస్తుండటంతో తిరునాళ్లకు కళ సంతరించుకుంది. ఈనెల 28 నుంచి ఫిబ్రవరి 4వ తేదీ వరకు రెంటచింతలలోని సెయింట్ జోసెఫ్ క్రీడా మైదానంలో రాష్ట్రస్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బల ప్రద ర్శన పోటీలు జరగనున్న నేపథ్యంలో తిరునాళ్లసందడి మొదలు కానుంది. మొత్తం ఆరు విభాగాల్లో ఎడ్ల పోటీలు నిర్వహించనున్నారు. 28న రెండు పళ్ళ జతల విభాగంలో ప్రథమ బహుమతి రూ. 30వేలు, 29న నాలుగు పళ్ళ జతల విభాగంలో ప్రథమ బహుమతి రూ.40వేలు, 30న ఆరు పళ్ళ జతల విభాగంలో ప్రథమ బహుమతి రూ.45వేలు, 31న నిర్వహించే న్యూ కేటగిరి విభాగంలో ప్రథమ బహుమతి రూ.65 వేలు, ఫిబ్రవరి 1న జూనియర్ విభాగంలో ప్రథమ బహుమతి రూ.80వేలు, 3న సీనియర్ విభాగంలో ప్రథమ బహుమతి రూ. 1.25వేలు, ద్వితీయ బహుమతి లక్ష రూపాయలు, తృతీయ బహుమతి రూ.80వేలు లుగా నిర్ణయించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పోటలకు తెలంగాణ రాష్ట్రం నుంచి కూడా ఆహ్వానిస్తున్నట్లు కానుక మాత ప్రదర్శన కమిటీ ప్రకటించింది.

ఆడ పిల్లలను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : నేడు ఆడ పిల్లలను అన్ని రంగాలలో ప్రోత్సహిం చా ల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు అన్నారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బొర్రా నాగేశ్వరరావు మున్సిపల్ ఉన్నత పాఠశాలలో 'జాతీయ బాలిక దినోత్సవం వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహిం చారు. అనంతరం ప్రముఖ సైకాల జిస్ట్ ప్రత్యూష సుబ్బా రావు పేద కుటుంబాల నుండి కష్టాలను ఎదుర్కొని అద్భుతమైన ప్రతిభ చూపిస్తూ విజయ శిఖరాలను చేరిన భారతీయ మహిళల గురించి తెలుసుకోవాలని విద్యార్థినీలకు తెలియజేశారు. ప్రముఖ సాహితీవేత్త, వ్యాఖ్యాత వివిఎస్‌కే సుజాత మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ప్రతి బాలికను ఉన్నతంగా చదివించి ఆర్థికంగా తన కాళ్లపై తాను నిలబడేటట్లు తల్లితండ్రులు, ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాలన్నారు. కుమారి మానస భవాని విద్యార్థు లకు చెడు స్పర్శ-మంచి స్పర్శ ఏ విధంగా ఉంటుంది. దానిని ఏ విధంగా గుర్తించాలో తెలియజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జిలాని, పాఠశాల ఉపాధ్యాయులు, చావా శివాజీ, చావా లక్ష్మి, రాధాకృష్ణ, పావని, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లు

- సంయుక్త కలెక్టర్ భార్గవ్ తేజ

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లను శనివారం సాయంత్రం నాటికి పూర్తి చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ అధికారు లను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీసీ సమావేశ మందిరంలో గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై జిల్లా సంయుక్త కలెక్టర్ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ శకటాలను ఆకర్షణీయంగా రూపొందించి పెరేడ్‌లో ప్రదర్శించ చేందుకు సిద్ధపరచాలన్నారు. ప్రభుత్వ పథకాలు ఉట్టిపడేలా స్టాళ్లను ఏర్పాటు చేయాలన్నారు. దేశ భక్తిని ప్రతిబింబించే విధంగా విద్యార్థులచే సాంస్కృతిక కార్య క్రమాలు నిర్వహించేందుకు డిఈఓ తగు ప్రత్యేకచర్యలు తీసు కోవాలని సూచించారు. పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌ను అందంగా తీర్చిదిద్ది పరిశుభ్రతతో పాటు పోలీస్‌కవాతు ఏర్పాట్లపై పోలీస్ అధికారులతో సమన్వయ పరచుకుని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిం చేందుకు తగు చర్యలు చేపట్టాలని సూచించారు. డీఆర్ఓ షేక్. ఖజావలి, డిప్యూటీ కలెక్టర్ గంగరాజు, ఆర్డిఓ శ్రీనివాస రావు, జెడ్పిసిఈఓ జ్యోతిబసు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు తపాలా కార్యాలయ భవన నిర్మాణానికి ముహూర్తం ఖరారు

విశాలాంధ్ర-దాచేపల్లి : పల్నాడు జిల్లాలో రెండు చోట్ల తపాలా కార్యాలయ భవన నిర్మాణానికి ఆ శాఖ ఉన్నతాధికారులు ముహూర్తం ఖరారు చేసినట్లు తెలిసింది. దీనిలో భాగంగానే నరసరావుపేట పోస్టల్ సూపరింటెండెంట్ వెంకటస్వామితో పాటు విజయవాడ నుంచి ఉన్నతాధికారులు, శాఖ ఇంజినీ రింగ్ అధికారులు తాజాగా దాచేపల్లి వచ్చి స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. సత్తెనపల్లిలో హెడ్ పోస్టాఫీసు నిర్మాణానికి రూ.2.40 కోట్లు, దాచేపల్లిలో సబ్ పోస్టాఫీసు నిర్మాణానికి రూ.45 లక్షలు మంజూరైనట్లు సమాచారం. ఈ రెండు చోట్ల ఫిబ్రవరి 8న భూమి పూజ చేయనున్నట్లు తెలిసింది. 1980 ప్రాంతానికి పూర్వం నుంచే ఈ శాఖకు చెందిన 10 సెంట్ల స్థలంలో భవనం నిర్మించాలని సంబంధిత ఉన్నతాధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. పాతికేళ్ల తర్వాత పోస్టల్ ఖాతాదారుల కల సాకారం కానుంది.

ప్రకటన

(లింకు డాక్యుమెంటు పోయినవి)

యిందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా యన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ, కృష్ణలంక, భ్రమరాంబపురం, మలేరియా క్లినిక్ రోడ్డు, డోర్ నెం.41-22/3-30 బి.ఆర్. కపురస్తులు (లేటు) చిర్రా నారయ్య గారి కుమారుడు చిర్రా గోవింద్ అయిన నా క్లయింట్ ది. 2.11.2024వ తేదీన ఉదయం గం.11.00 లకు తన పేరున గల ఒరిజినల్ దఖలు డాక్యుమెంటు నెం. 7070/2019, తేది. 30.09.2019 మరియు దీనికి సంబంధించిన లింకు డాక్యుమెంటు విక్రయ దస్తావేజు నెం. 1623/1996, తేది.31.05.1996 ఎస్.ఆర్.ఓ. గుణదలలో రిజిష్టరు కాబడిన వాటిని రెండు ప్లాస్టిక్ ఫోల్డర్లలో పెట్టి విడిగా పెట్టుకొని, బైక్‌పై నా క్లయింట్ తన యింటినుండి గాంధీనగర్ లేపాక్షికి ఎదురుగా వున్న జిరాక్సు షాపుకు వచ్చి, జిరాక్సు తీయు నిమిత్తం పరిశీలించగా, పై లింకు డాక్యుమెంటు నెం. 1623/1996గల ప్లాస్టిక్ ఫోల్డర్‌తో సహా కనబడలేదు. అయినప్పటికి చాలాచోట్ల వెతికినారు, కాని కనబడలేదు. అయితే ఈ లింకు డాక్యుమెంటు ఆస్తి విజయవాడ, గుణదల ఎస్.ఆర్.ఓ. రామవరప్పాడు గ్రామ పంచాయితీ, రామవరప్పాడు గ్రామంలో గల రీ. సర్వే నెం.108/1, అసెస్మెంటు నెం. 4869, డోర్ నెం. 8 - 195, ప్లాటు నెం. 76 ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు: తూర్పు: ప్లాటు నెం.71, దక్షిణం: బందరు రైల్వే లైను, పడమర : బజారు, ఉత్తరం: ప్లాటు నెం.75. ఈ నాల్గు హద్దుల మధ్య గల చ.గ.161.0లు గల స్థిరాస్తి పై నా క్లయింటుకు పూర్తి హక్కులు కలవు. అయితే ఈ పై ఒరిజినల్ లింకు డాక్యుమెంటు నెం.1623/1996 సంబంధించిన కాగితములు పోయినవి. ఒకవేళ ఎవరికైనా దొరికిన యెడల వాటిని ఈ క్రింది చూపబడిన చిరునామాలో గాని లేక స్వయంగా అప్పగించగలరు మరియు అలాగాక వాటిని దుర్వినియోగం లేక తాకట్టు పెట్టిన యెడల నా క్లయింటుకు యెలాంటి సంబంధం లేదు మరియు ఒకవేళ ఎవరికైనా ఈ ఆస్తిపై ఆక్షేపణలు వున్నయెడల, ఈ తేది లగాయితు 10 రోజులలో ఈ క్రింది చిరునామాలో సంప్రదించగలరు మరియు నా క్లయింట్ ఈ ఆస్తిని యితరులకు విక్రయించుటకు విక్రయ దస్తావేజును వ్రాసి, రిజిష్టరు చేయుటకు సిద్ధముగా వున్నారు, కావున ఆ తరువాత వచ్చు ఫిర్యాదులు నా క్లయింటును ఏ విధంగాను బైండ్ చేయజాలవని యిందు మూలముగా తెలియపర్చుచున్నాను.

G. SIVA PRASADA RAJU, B.Com., B.L.,
ADVOCATE & NOTARY,
Regd.No: 5758
23-5-6, Vandanapu Vari Street
Satyanarayanapuram,
VIJAYAWADA-520 011.

కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

- నగర కార్యదర్శి కోట మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగరంలో సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాలకు విశేష స్పందన లభిస్తుందని ఆ పార్టీ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి తెలిపారు. స్థానిక చౌడవరం చంద్ర రాజేశ్వరరావు(సీఆర్) నగర్‌లో శంకర్ కంటి ఆసుపత్రి వారి సహకారంతో సీపీఐ ఆధ్వర్యంలో శుక్రవారం శుక్లాల శస్త్రచికిత్సల క్యాంప్ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన కోట మాల్యాద్రి వైద్య శిబిరాన్ని ప్రారంభించి ప్రసంగించారు. చంద్ర రాజేశ్వరరావు నగర్‌లో ఇది 9వ క్యాంప్ అయినప్పటికీ సుమారు 350 మందికి ఆపరేషన్లు చేయించడం జరిగిందని, ఇక్కడ ఉన్న పేదలు, మధ్యతరగతి వారు ఈ శిబిరంను ఉపయోగించుకొని వారి కంటి చూపును మెరుగుపరచుకోవాలని కోరారు. అన్ని అవయవాల్లో నేత్రాలు ప్రధానమైనవని, అందువలన ప్రతిఒక్కరూ కంటి చూపును మెరుగుపరుచుకోవాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్య, వైద్యంను వ్యాపారంగా చూస్తున్న ఈ పరిస్థితుల్లో సీపీఐ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతు ఒదని తెలిపారు. గతంలో ఇక్కడ అనేక శిబిరాలు నిర్వహించా మని, నేడు ఈ వైద్య శిబిరంలో శుక్లాల ఆపరేషన్లకు అర్హులైన వారిని హాస్పిటల్‌కు తీసుకువెళ్లడం జరుగుతుందని చెప్పారు. ఆపరేషన్లు అయిన అనంతరం చంద్ర రాజేశ్వరరావునగర్‌లో వారిని తీసుకొచ్చి వదిలిపెడతారని వివరించారు.సీపీఐ ధర్నాలు, ఊరేగింపులకే పరిమితం కాకుండా ప్రజా సేవ లోను ముందుంటుందన్నారు. గుంటూరు నగరంలోని చంద్ర రాజేశ్వరరావు నగర్‌ను 14 సంవత్సరాల క్రితం ఇల్లు లేని పేదలను సమీకరించి ఇంటి నిర్మాణానికి స్థలం ఆక్రమణ చేయడం జరిగిందని, అనంతరం వివిధ పోరాటాల ఫలితంగా నామమాత్రపు రోడ్లు, కాలువలు, వీధిదీపాలు, నీటిబోర్లు ఏర్పాటు చేసుకోగలిగామని తెలిపారు. అలాగే ఓట్లు, ఇంటి పన్ను, స్వచ్ఛభారత్ మరుగుదొడ్లు పోరా టాల ఫలితంగా సాధించుకున్నామని గుర్తుచేశారు. ఇక్కడ నివాసం ఉంటున్న ప్రతిఒక్కరి ఇంటికి రిజిస్ట్రేషన్ సౌక ర్యం కల్పించి పేద ప్రజల సొంత ఇంటి కల నెరవేర్చాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నగర కమిటీ సభ్యులు నేనావత్ దేవానాయక్, మస్తాన్, షేక్ ఖాసిం, శంకర్ కంటి వైద్యశాల నిర్వాహకులు రవి పాల్గొన్నారు.

ఎన్టీఆర్ కాలనీలో మౌలిక సదుపాయాలు వెంటనే పూర్తి చేయాలి

- మార్చి మాసాంతానికి మరో 1500 ఇల్లు పూర్తి
- మంత్రి పార్థసారధి

విశాలాంధ్ర-నరసరావుపేట: రాష్ట్ర ప్రభుత్వం గృహ నిర్మాణాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నదని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబం ధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. శుక్రవారం నరసరావుపేట మండలం ఉప్పలపాడు అర్బన హౌసింగ్ లే అవుట్‌లో లాబ్ది దారులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన ప్రసంగించారు. జగనన్న కాలనీలను పి.యం.ఎ.వై ఎన్టీఆర్ కాలనీలుగా పేరు మార్చడం జరిగింద న్నారు. మెయిన్ రోడ్డు నుండి కాలనీ వరకు విద్యుదీకరణ పనులు త్వరితగతిన ఏర్పాటు చేయడం జరుగు తుందన్నారు. మార్చి మాసాంతానికి మరో 1500 ఇల్లు పూర్తి స్థాయిలో నిర్మించడం జరుగుతుందన్నారు. రానున్న 5 సంవత్స రాలలో ప్రతి పేద వానికి గృహ వసతి కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని ప్రతి పేదవానికి సొంత ఇంటి కల నిరవేర్చేలా పనులు చేపట్టాలని ముఖ్యమంత్రి సూచిం చారన్నారు. 2014-2019 కాలములో గృహ నిర్మాణానికి ప్రభుత్వం 2.5 లక్షల రూపాయలు ఇవ్వగా గత ప్రభుత్వంలో రాష్ట్ర ప్రభుత్వం కేవలం 30 వేల రూపాయలు, కేంద్ర ప్రభుత్వం లక్షా యాభై వేల రూపాయలు ఇవ్వడం జరిగిం దన్నారు. రోడ్ల నిర్మాణానికి మరియు మౌలిక వసతుల కల్పనకు గృహ నిర్మాణ శాఖ నుండి నిధులు మంజూరు చేయడంతో పాటు కలెక్టర్ నిధులు జోడించి పనులు చేపట్టడం జరుగుతుంద న్నారు. పోలీస్ శాఖ వారితో లిఖిత పూర్వకంగా లేఖ రాసి కాలనీలో అసాంఘిక కార్యక్రమాలు జరుగ కుండా పెట్రోలింగ్ నిర్వహి ంచేలా చర్యలు తీసుకోవడం జరుగుతుం దన్నారు. 2026 నాటికి చేపట్టిన గృహ నిర్మాణ లక్ష్యాలు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. గుత్తే దారులకు బిల్లులు చెల్లించడం జరుగుతుం దన్నారు. యస్.యస్.టీలకు మరో 70 వేల రూపాయలు చెల్లించే విషయం పరిశీలనలో ఉందన్నారు. పి.యం.ఎ.వై ఎన్టీఆర్ కాలనీలతో సుందరంగా ఆర్చ్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. కాలనీలో ఉన్న 18బోర్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సంబంధిత శాఖలతో మాట్లాడి ఎన్ని ఇల్లు ఉన్నాయి, ఎంత మంది పిల్లలు ఉన్నారో అధ్యయనం చేసి ప్రభుత్వ స్కూలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కాలనీ వాసులు సౌకర్య వంతంగా నివసించేలా అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతు oదన్నారు. రానున్న రోజులలో మెప్మా ద్వారా లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. స్థానిక శాసన సభ్యులు చదలవాడ అరవింద బాబు, జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, రెవెన్యూ డివిజనల్ అధికారి మాధవీ లత, గృహ నిర్మాణ శాఖ అధికారి వేణుగోపాల్, శాఖల అధికారులు పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర- గుంటూరు వైద్యం : బాలి కల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని హోప్‌విన్ హాస్పిటల్స్ చైర్మన్, ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ షమా సుల్తానా విద్యార్థులకు పిలుపునిచ్చారు. గుంటూరు పొన్నూరు రోడ్డు సంగడిగుంటలో ఉన్న ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాల (మైనారిటీ బాలికలు) లో 'జాతీయ బాలిక దినోత్సవం వేడుకలు హోప్‌విన్ హాస్పి టల్స్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం వైభవంగా జరి గాయి. డాక్టర్ షమా సుల్తానా నేడు భారత దేశ వ్యాప్తంగా ఆడపిల్లలు ఎదుర్కొంటున్న విద్య, పోషకాహారం బాల్య వివా హాలు చట్టపరమైన హక్కులు గురించి..వైద్య సంరక్షణ గురించి రక్షణ వంటి తదితర సమస్యలపై విద్యార్థినీలకు అవగాహన కల్పిం చారు. అలాగే సర్వైకల్ క్యాన్సర్, హెచ్‌పీవీ టీకాల ప్రాముఖ్యత గురించి తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బాలికల ప్రాముఖ్యతను తెలియజేసేందుకు ప్రతి సంవత్సరం జనవరి 24వ తేదీన జాతీయ బాలిక దినోత్సవాన్ని నిర్వహిం చుకున్నట్లు చెప్పారు. మహిళ, శిశు సంక్షేమ అభివృద్ధికి ప్రభు త్వాలు అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఫిబ్రవరి 4వ తేదీన వరల్డ్ కాన్సర్ డే సందర్భంగా సలాం నమస్తే గుంటూరు సొసైటీ ఆధ్వర్యంలో జరిగే ప్రాజెక్ట్ సర్విక-50 పేద ఆడపిల్ల లకు హెచ్‌పీవీ వ్యాక్సిన్, ఫాగ్‌సీలను ఉచితంగా వేయనున్నట్లు చెప్పారు. 250 మంది బాలికలు హాజర య్యారు. గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీలు, హోప్‌విన్ హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

మండల పరిషత్ కార్యాలయము - చందర్లపాడు

ఆర్.సి.నెం.13/ఎ/2024 తేది : 20-01-2025

వేలం నోటీసు

శ్రీయుత ముఖ్య కార్యనిర్వహణ అధికారి వారి మౌఖిక ఆదేశముల మేరకు యన్.టి.ఆర్ జిల్లా చందర్లపాడు మండల పరిధిలోని పొక్కునూరు ఫెర్రీ నుండి గుంటూరు జిల్లా అచ్చంపేట మండలము కోగంటివారి పాలెం వరకు 2024-2025 సం.లకు (ది.01-02-2025 నుండి ది.31-01-2026)వరకు అనగా 12 నెలల కాలమునకు కృష్ణానదిపై పడవ/బల్లకట్టు త్రిప్పి సుంకం వసూలు చేయుటకు ది.03-01-2025 తేదీ అనగా శుక్రవారము నిర్వహించిన పాట కొన్ని అనివార్య కారణముల వలన రద్దు చేయడమైనది. ది.28-01-2025న అనగా మంగళవారం మరల బహిరంగ వేలం ఉదయం 11.00 గంటలకు మండల పరిషత్ కార్యాలయము, చందర్లపాడు నందు నిర్వహించబడును. ఈ క్రింద తెలిపిన షరతులకు లోబడి వేలం నిర్వహించుటకుగాను ముందుగా ధరావత్తు రూ.92,500/- డిమాండు డిపాజిట్ ముఖ్య కార్యనిర్వహణాధికారి, కృష్ణా, మచిలీపట్నం వారి పేరున చెల్లించి వేలంలో పాల్గొనవలెను. అప్‌సెట్ విలువ రూ.9,25,000/-లు ఇతర వివరములు/షరతులకు చందర్లపాడు మండల ప్రజా పరిషత్, కార్యాలయపు పని వేళలయందు సంప్రదించి తెలుసుకోనగలరు.

28.01.2025 న అనగా మంగళవారం బహిరంగ వేలం ఉదయం 11.00గం॥లు నుండి నిర్వహించబడును. సదరు వేలం ఏదైనా కారణము చేత ఆరోజు పూర్తికానియెడల మరుసటి రోజు గాని లేక నిర్ణయించబడిన తదుపరి తేదిలలో గాని జరుపబడును అటువంటి సందర్భంలో తదుపరి వేలం చందర్లపాడు మండల పరిషత్ కార్యాలయం నోటీసు బోర్డు నందు మరియు టాం టాం ద్వారా సమాచారంతెలియపరచబడును.ఎట్టి కారణము తెలుపకనే వేలం జరుపుటకు నిరాకరించుటకు లేదా తిరిగి వేలం నిర్వహించుటకు వేలం అధికారి గారికి పూర్తి అధికారం కలదు.

యస్.వి. నాంచారయ్య, మండల పరిషత్ అభివృద్ధి అధికారి,
మండల ప్రజా పరిషత్, చందర్లపాడు

రొంపిచర్ల పోలీస్ స్టేషన్ ఎస్ఐగా మణికృష్ణ బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-రొంపిచర్ల: స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐగా సిహెచ్ మణికృష్ణ శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఆయన నరసరావుపేట, చందోలు పోలీస్ స్టేషన్లలో ఎస్ఐగా పనిచేసి బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇక్కడ ఎస్ఐ గా పనిచేస్తున్న అశోక్ నరసరావుపేట రూరల్ పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వెళ్లారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని అన్నారు. మండలంలో అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు.